ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## రైతులకు శుభవార్త..

పీఎం కిసాన్ డబ్బులు వచ్చేది అప్పుడే.. తేదీ ఖరారు!



శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 304 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# పార్టీ లైన్ దాటొద్దు.. ఐక్యంగా ఉంటేనే బలం

-ఏదైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురండి
-కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకం
-ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి
-నిధుల కొరత ఉన్నా చాలా సాధించాం
-చేసింది ప్రజలకు చెప్పుకోలేక పోతున్నాం
-మండలాల వారీగా కార్యక్రమాలు చేపట్టాలి
-పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం నిర్దేశం
-కుల గణనపై సూర్యాపేటలో బహిరంగ సభ
-వర్గీకరణపై గజ్వేల్ లేదా నర్సాపూర్‌లో!
-రాహుల్, ఖర్గేను పిలిచేందుకు ఢిల్లీకి సీఎం
-మరో 3 రోజుల్లో పీసీసీ కార్యవర్గం: మహేశ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):** "పడవకు రంధ్రం పడితే దాన్ని నడిపేవాడే కాదు.. ఆ పడవలో కూర్చున్న అందరూ మునుగుతారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వమూ బలంగా ఉంటుంది. అందరం కలిసికట్టుగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది" అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎవరూ పార్టీ లైన్ దాటొద్దని, క్రమశిక్షణతో మెలగాలని.. గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో గురువారం జరిగిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో హెచ్చరించారు. "రాజకీయాల్లో నమ్మకమే ప్రధానం. నమ్మకంతో పనిచేస్తేనే ప్రజలు విశ్వసిస్తారు. ఫలితమూ దక్కుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడూ నాయకుని ఆలోచనా విధానం గురించి తెలుసుకుని పనిచేయాలని.. రాహుల్‌గాంధీ ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకునే రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలను తీసుకున్నామని రేవంత్ గుర్తుచేశారు. ఈ నిర్ణయాలతో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇక మీదట తరచుగా కలుస్తూ ఉందామని, సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. అలాగే ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాలపై క్యాబినెట్ అనుమతి లేకుండా ఎవరూ అడ్డగోలు ప్రకటనలు చేయవద్దని హెచ్చరించారు. అలాంటినిర్ణయాలను.. మంత్రివర్గం నిర్దేశించినవారు మాత్రమే ప్రకటించాలన్నారు. సమగ్ర కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మక నిర్ణయాలని.. దేశంలోనే మొదటి సారిగా తెలంగాణ

# అందరితో.. అందరి కోసం

ప్రభుత్వాన్ని నడుపుతున్న విధానం ఇదే.. కాంగ్రెస్ హయాంలో అన్నీ బుజ్జగింపు నిర్ణయాలే
అన్ని వర్గాల సంతృప్తే మా లక్ష్యం
అంబేద్కర్ అంటే కాంగ్రెస్‌కు గౌరవం లేదు: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ (అందరితో కలిసి.. అందరి అభివృద్ధి కోసం) సిద్ధాంతమే తమ ప్రభుత్వాన్ని నడిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. పేదలు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారి సంక్షేమం కోసం సర్కారు పని చేస్తోందన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు బదులిస్తూ మోదీ గురువారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భం గా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస‌పై విమర్శలు కురిపించారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరు దశాబ్దాలపాటు

# రేవంత్ కు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రశంసలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):** రాష్ట్ర అభివృద్ధి దిశగా సమర్థమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రశంసించింది. రేవంత్ రెడ్డి సుదూరదృష్టిని, సమర్థమైన ఆలోచన విధానాన్ని, సమాజ హితం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా కొనియాడింది. ఈ మేరకు ముఖ్యమంత్రికి డబ్ల్యుఈఎఫ్ లేఖను రాసింది. ముఖ్యంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు, నగర రవాణా వ్యవస్థను సులభతరం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే ప్రణాళికలు బాగున్నాయని పేర్కొంది. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించి, వృద్ధిని న్యాయబద్ధంగా ప్రజలందరికీ



# బీసీ జనాభా ఇందుకే తగ్గిందా

## కొంతమంది కులం మార్చుకున్నారా?

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):** బీసీ జనగణ తర్వాత జనాభా తగ్గడం పై తీవ్ర వివాదం చెలరేగింది. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుతుంటే తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా ఎందుకు తగ్గింది అంటూ అటు ప్రజలు, ఇటు బీసీ నేతలు ఆశ్చర్యం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఓసి జనాభా ఎలా పెరిగిందని ప్రశ్నిస్తున్నారు. అయితే ఇందులో ఒక లాజిక్ ఉందంటూ చెప్తున్నారు కొందరు అధికారులు.

దేశవ్యాప్తంగా సగటున ప్రతి జనాభా లెక్కల్లో 13% పెరుగుదల కనిపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పదేళ్లకు 13 నుంచి 15% జనాభా పెరుగుతుంది. కానీ విచిత్రంగా తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కుల గణన లెక్కల్లో మాత్రం బీసీ జనాభా తగ్గింది.



# కులగణన సర్వే వివరాలను కెసి వేణుగోపాల్‌కు అందజేశాం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



# ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ లేఖ



**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలకు సోనియా, రాహుల్ గాంధీలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ గురువారం లేఖ రాశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీ కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా శ్రమించారని వెల్లడించారు.

# బీఆర్ఎస్ విమర్శలు చేయడం అనవసరం

## మేము చేసి చూపించాం : సీతక్క



# పార్టీ లైన్ దాటొద్దు.. ఐక్యంగా ఉంటేనే బలం

ప్రభుత్వం వాటిని చేపట్టిందని సీఎం ఈ భేటీలో పేర్కొన్నారు. నిధులకు కొరత ఉన్నా.. రైతు రుణమాఫీ అమలు, సన్న వడ్లకు బోనస్, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు, రూ.500కే వంట గ్యాస్, రైతు భరోసా తదితర పథకాలనూ అమలు చేస్తూ వస్తున్నామన్నారు. "ఏడాది పాలనలో మనం సాధించింది తక్కువేం కాదు. అయితే.. చేసింది ప్రజలకు చెప్పుకోలేక పోతున్నాం. చేసింది చెప్పుకోవడానికి మొహమాట పడాల్సిన అవసరం లేదు. దూకుడుగా ముందుకు వెళదాం" అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలతో పాటు ఏడాదిలో అమలు చేసిన కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇందుకోసం మండలాలస్థాయిలో అంబేద్కర్ విగ్రహాల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీలు తీయాలని సూచించారు. కొత్త ఎమ్మెల్యేలు మొదటిసారి గెలవడం తేలికేనని, ప్రజలతో మమేకమైతేనే రెండోసారి గెలుస్తారని పేర్కొన్నారు.

సభలు పెట్టి చెబుదాం..

కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలపై నెలాఖరులోగా రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలను నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కులగణన సర్వేపై సూర్యాపేటలో లక్షలాది మందితో.. ఎస్సీ వర్గీకరణపై గజ్వేల్ (లేదా) నర్సాపూర్‌లో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ సభలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళుతున్నామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన తీరు గురించి రాహుల్‌కు, ఖర్గేకు వివరించనున్నట్లు వెల్లడించారు. కాగా.. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేల్లో పలువురు.. తీన్మార్ మల్లన్న వ్యవహారశైలిని తప్పుబట్టారు. పార్టీ లైన్ దాటి మాట్లాడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇక.. రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నా వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని పార్టీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు ఆవేదన వెలిబుచ్చారు. స్థానిక ఎన్నికల్లో బలహీన వర్గాలకు 42 శాతం టిక్కెట్లు ఇస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన హర్షణీయమని.. దీనివల్ల ఆ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లభిస్తుందని జీవన్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా సహా వివిధ కార్యక్రమాలకు, నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు త్వరిత గతిన నిధులు విడుదల చేస్తామని పార్టీ ఎమ్మెల్యేలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో.. సర్కారు చేసిన పనులన్నింటినీ ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. శాస్త్రీయంగా కులగణన సర్వే జరిగిన తీరు గురించి మంత్రి ఉత్తమ్ వివరించగా.. ఎస్సీ వర్గీకరణ జరిగిన తీరు గురించి మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల్లోనే దాని అమలుకు సంబంధించి శాసనసభలో ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. వర్గీకరణ అమల్లోకి వచ్చిన తర్వాతనే రిక్రూట్‌మెంట్లు చేపడతామని చెప్పారని గుర్తుచేశారు.

ఆ నలుగురు తప్ప..

స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, వాకాటి శ్రీహరి, దొంతి మాధవరెడ్డి మినహా ఈ సమావేశానికి అందరు ఎమ్మెల్యేలూ హాజరయ్యారు. రాని వారు వ్యక్తిగత కారణాలతోనే హాజరు కాలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు పదిమంది హాజరు కాలేదు. కులగణన సర్వేకు సంబంధించి ప్రభుత్వంపై విమర్శలు చేసిన తీన్మార్ మల్లన్న కూడా రాలేదు. కాగా.. ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్ ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులూ వెళ్లారు. రాహుల్‌ను, ఖర్గేను కలిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ సభలకు రావాలని ఆహ్వానించనున్నారు.

మరో మూడు రోజుల్లో పీసీసీ కార్యవర్గం: మహేశ్‌కుమార్ గౌడ్

మరో మూడు రోజుల్లో టీపీసీసీకి నూతన కార్యవర్గం ఏర్పాటు కానున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. కార్యవర్గం కూర్పునకు సంబంధించి.. గురువారంనాటి సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించే కార్యాచరణనూ సూచించామన్నారు. కులగణన శాస్త్రీయంగా జరిగినా బీసీ సంఘాలను ప్రతిపక్షం తప్పుదోవ పట్టిస్తోందని.. ఈ నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిందిగా సూచించామని తెలిపారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై అవాస్తవాలను ప్రచారం చేస్తున్న వారి నోళ్లు మూయించేలా ఈ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. బీజేపీతో బీఆర్ఎసకున్న లోపాయికారీ ఒప్పందాన్ని బలోపేతం చేసుకునేందుకే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లినట్లు తమకు అనుమానం కలుగుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

# అందరితో.. అందరి కోసం

కాంగ్రెస్ పాలనలో బుజ్జగింపు విధానాలే నడిచాయి. కొందరికి మాత్రమే ఇవ్వటం.. మిగిలినవారికి నిరాకరించటం అనే విధంగా పాలన నడిచింది. 2014 తర్వాత ఈ పద్ధ తి మారింది. బుజ్జగింపు విధానాల మీద కాకుండా.. అందరి సంతృప్తే లక్ష్యంగా పాలన మొదలైంది. వనరులను సమర్థంగా ఉపయోగించుకోవటం, ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా అందరికీ పథకాలను చేరువ చేయటంపైనే దృష్టి పెట్టాం. ఈ విధంగా ప్రతీ స్థాయిలో సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ విధానాన్ని అమలుపరిచాం. దాని ఫలితాలు ప్రస్తుతం చూస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం' అని మోదీ తెలిపారు.

ఓబీసీ ఎంపీల డిమాండ్‌ను పట్టించుకోలేదు

ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పార్టీలకు అతీతంగా ఓబీసీ ఎంపీలు 3 దశాబ్దాలపాటు డిమాండ్ చేసినా.. నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అంగీకరించలేదని ప్రధాని గుర్తు చేశారు. కానీ, తాము ఓబీసీ కమిషన్‌ను ఏరాటు చేయటమేగాక రాజ్యాంగబద్ధతను కల్పించామన్నారు. దేశంలో రిజర్వేషన్ సమస్య ఎప్పుడు ముందుకొచ్చినా సమాజంలో అశాంతికి కారణమయ్యేదని, కానీ, తాము ఎవరి కోటానూ తగ్గించకుండా ఆర్థికంగా వెనుకబడిన (ఈబీసీ) వర్గాలకు 10్న రిజర్వేషన్ కల్పించామని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజికవర్గాలు కూడా స్వాగతించాయని మోదీ చెప్పారు. అంబేడ్కర్‌ను కాంగ్రెస్ గౌరవించలేదని, వారి పాలనలో ఆయనకు భారతరత్న ఇవ్వలేదని, ఇప్పుడు మాత్రం తప్పనిసరి పరిస్థితుల్లో జైభీం అని నినదిస్తోందన్నారు.

మజ్రూ సుల్తాన్‌పురిని అరెస్టు చేయించారు

ఎమర్జెన్సీకి అనుకూలంగా మాట్లాడనందుకు బా లీవుడ్ హీరో దేవానంద్ సినిమాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దూరదర్శన్‌లో ప్రదర్శించకుండా నిషేధించిందని, గాయకుడు కిశోర్‌కుమార్ పాటలపైనా ఇలాగే ఆంక్షలు విధించిందని మోదీ పేర్కొన్నారు. నిరసనల్లో పాల్గొన్నందుకు ప్రముఖ కవి మజ్రూ సుల్తాన్‌పురి, నటుడు బల్‌రాజ్ సాహ్నిలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయించిందని తెలిపారు.

# రైతులకు శుభవార్త..

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 19వ విడతను కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 2025 చివరి నాటికి అర్హత కలిగిన లబ్ధిదారులకు పంపిణీ చేస్తుందని తెలుస్తోంది. మీడియా నివేదికల ప్రకారం.. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి కిసాన్ యోజన 19వ విడతను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేస్తారని అన్నారు. వ్యవసాయ కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఫిబ్రవరి 24న బీహార్‌ను సందర్శించబోతున్నానని ఆయన చెప్పారు. అదే రోజు, ప్రధానమంత్రి రైతుల ఖాతాల్లో ఆ మొత్తాన్ని జమ చేస్తారని తెలిపారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (%ూవీ-ఖ×ూూచీ%) పథకం కింద ప్రయోజనాలను పొందడానికి %జు-ఖ్జ% తప్పనిసరి. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (%ూవీ-ఖ×ూూచీ%) పథకం 18వ విడత చెల్లింపును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 15, 2024న విడుదల చేశారు.

పీఎం కిసాన్ అనేది భారత ప్రభుత్వం నుండి 100% నిధులతో కూడిన కేంద్ర పథకం. నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ అవుతాయి. ఈ పథకం కింద సంవత్సరానికి రూ.6,000 చొప్పున మూడు సమాన వాయిదాలలో రూ. 6,000 ప్రత్యక్ష చెల్లింపును బదిలీ చేస్తారు. అంటే అర్హత కలిగిన రైతుల ఖాతాలకు ఒక్కొక్కరికి రూ.2,000 బదిలీ చేయబడుతుంది. ఈ పథకానికి రైతుల %వఖ్జ% ఉండటం చాలా ముఖ్యం. ప్రధాన మంత్రి కిసాన్ యోజన ప్రయోజనాలను నకిలీ వ్యక్తులు పొందుతున్నారో లేదో తెలుసుకోవడానికి సమాచారాన్ని పొందవచ్చు. అలాగే రైతులు ఈ పథకం ప్రత్యక్ష ప్రయోజనాన్ని ఏ మధ్యవర్తి ప్రమేయం లేకుండా పొందాలి.

ప్రధానమంత్రి కిసాన్ యోజనకు ఎలా నమోదు చేసుకోవాలి?

అర్హత కలిగిన లబ్ధిదారులు ఆధార్ కార్డు, పౌరసత్వ రుజువు, తమ భూమిని కలిగి ఉన్నారని నిరూపించే పత్రాలను అందించడం, వారి బ్యాంక్ ఖాతా వివరాలను అందించడం, %వ-ఖ్జ% ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి. %ూవీ-ఖఱఋఅ ఱఎఋఅ చీఱఎస్త్రఱ ొశీఋఋు% లో నమోదు చేసుకోవడానికి అర్హత కలిగిన రైతులు %ూవీ-ఖఱఋఅ% పోర్టల్‌ను సందర్శించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. లేదా వారి సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ (%జూజ%) కి వెళ్లండి. మీ రాష్ట్ర ప్రభుత్వ నోడల్ అధికారులను సంప్రదించండి. స్థానిక పట్వారీలను లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించండి.

# బీసీ జనాభా ఇందుకే తగ్గిందా

మరోపక్క అదర్ క్యాస్ట్ జనాభా పెరిగింది. ఇప్పటివరకు అధికారికంగా ఏ కులం జనాభా ఎంత ఉందనేది ప్రభుత్వం ప్రకటించకపోయినా%ొ% అనధికారికంగా కొంత సమాచారం మాత్రం బయటకు వచ్చింది. ఆ సమాచారం ఆధారంగా రాష్ట్రంలో మున్నూరు కాపు సంఖ్య చాలా మేరకు తగినట్లుగా కనిపిస్తుంది. 2014లో సకుటుంబ సర్వే ఫలితాల్లో మొదటగా ముదిరాజ్, రెండవ స్థానంలో మున్నూరు కాపు, మూడో స్థానంలో గౌడ, నాలుగవ స్థానంలో యాదవ సామాజిక వర్గాలున్నాయి. కానీ ఇప్పుడు మాత్రం మున్నూరు కాపు సామాజిక వర్గం 4వ స్థానంలో ఉందనేది అనధికార సమాచారం. ఇందువల్లనే మొత్తం బీసీలు తగ్గిపోయారని కొంతమంది నేతలు చెప్తున్నారు.

మరి ఇలా ఎలా జరిగింది?

మున్నూరు కాపులు గతంలో ఓసీ కేటగిరీలో ఉండేవాళ్ళు. ఇప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్లో కాపులు ఓసి క్యాటగిరీలోనే ఉన్నారు. 1950 తర్వాత తెలంగాణలో మున్నూరు కాపులు గా కాపులోని కొన్ని వర్గాలను గుర్తించి బీసీలలో చేర్చారు. ఇప్పటికీ తెలంగాణ పల్లెల్లో మున్నూరు కాపులకు, రెడ్లకు పెద్ద తేడా ఉండదు. కొన్ని గ్రామాల్లో సంబంధాలు కూడా ఇచ్చిపుచ్చుకుంటారు. దీంతో మున్నూరు కాపులు చాలామంది రెడ్డి అని పేరు వెనకాల తగిలించుకున్నారు. తాజాగా జరిగిన సర్వేలో రెడ్డి అనే పేరు చివరి అక్షరాన్ని చూసి వాళ్ళందరినీ సర్వేయర్లు ఓసి జాబితాలో చేర్చినట్లు తెలుస్తోంది. రెడ్డి అని పేరు చివర్లో తగిలించుకున్న వారంతా మున్నూరు కాపులే అయి ఉండడంతో వారి జనాభా తగ్గిపోయింది. కానీ సాంకేతికంగా పేరు చివర రెడ్డి ఉన్న వాళ్లంతా బీసీ సర్టిఫికెట్ పొంది ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గం.

సర్వే చేసేందుకు వెళ్లిన సర్వేయర్లకు ఈ విషయం పూర్తిస్థాయిలో తెలియకపోవడంతో వారిని ఓసి క్యాటగిరీలో చేర్చారు. ఇందువల్లనే తెలంగాణలో బీసీ జనాభా తగ్గి ఓసి జనాభా పెరిగినట్లుగా కనిపిస్తుంది అనేది ఒక ప్రచారం. అసలు మొత్తం జనాభా తగ్గింది అనేది మరో ఆరోపణ. ఇందులో కూడా ఓటర్ లిస్టును ఇప్పుడున్న కులగరణ సర్వే తో పోల్చి చూడడం వల్ల వస్తున్న ఇబ్బంది అని కొంతమంది అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో చాలామందికి రెండు చోట్ల ఓటు ఉండటం వల్ల ఇలా జనాభా హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయని చెప్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇచ్చేవరకు బీసీ జనాభా పై ఆందోళన తగ్గే అవకాశం కనిపించడం లేదు.

## ప్రాక్టికల్ పరీక్షలకూ పటిష్ట నిఘా..

### తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించే సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 417 కాలేజీల్లో సీసీ కెమెరాలను అద్దెకు తీసుకున్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు.

మరోవైపు పరీక్షా కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 90 శాతం కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని కృష్ణ ఆదిత్య తెలిపారు. పరీక్ష సమయంలో పేపర్ ఓపెనింగ్ రూమ్, సెంటర్ ఎంట్రన్స్, కారిడార్, గ్రౌండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

పరీక్షా కేంద్రాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. అయితే కొన్ని కార్పొరేట్ కాలేజీలు సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాయని.. ఆ కాలేజీలకు పరీక్షా కేంద్రాలు ఇవ్వడం లేదని స్పష్టం చేశారు.



## తెలంగాణకు రూ.176.5 కోట్లు
# కేంద్ర నిధులు..




**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):**

జాతీయ రోడ్డు రవాణా శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి సహాయం 2024-2025 పథకం" నిర్వహణలో కీలకమైన మైలెస్టోన్స్ సాధించినందుకు, తెలంగాణ రాష్ట్రానికి అదనపు ప్రోత్సాహక సహాయం అందించనుంది కేంద్ర సర్కార్. తెలంగాణ రాష్ట్రం మైల్స్టోన్ 1 మరియు మైల్స్టోన్ 2 పథకాలలో 125 కోట్లు, 51.5 కోట్లు అర్హత సాధించిందని ప్రకటన విడుదల అయింది. తెలంగాణ రాష్ట్రం మోటార్ వెహికల్ టాక్స్ కన్సెషన్ ఇచ్చినందుకు అర్హత 50 కోట్లు గా ఉంది.

మైల్స్టోన్ 2 లో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం 15 ఏండ్లు పైబడి ఉన్న రవాణా వాహనాలు తొలగించడానికి స్క్రాప్ చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ను పంపినది. ఈ పథకం కింద 75 కోట్లు అర్హత సాధించింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రయారిటీగా తీసుకున్నందుకు 31.5 కోట్లు అర్హత సాధించింది, 20 కోట్లు ప్రాధాన్యత లేని జిల్లాల కోసం. మొత్తం 50.5 కోట్లు ప్రోత్సాహకం అందిస్తుంది. దీంతో తెలంగాణకు ఊరట లభించనుంది.

## రేవంత్ కు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రశంసలు

చేరువ చేయడం, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధిపై ఆయన అవలంబిస్తున్న స్పష్టమైన విధానాలను డబ్ల్యుఈఎఫ్ తన లేఖలో ప్రస్తావిస్తూ ప్రశంసించింది. రాబోయే పదేళ్లలో తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకనామిగా మారుతుందన్న రేవంత్ మాటలు డబ్ల్యుఈఎఫ్ సదస్సుకు హాజరైన పెట్టుబడుదారులకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొంది.

## ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ లేఖ

ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు మరింత న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న మేరకు ఈ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పునరుద్ఘాటించారు. ఈ మొత్తం బీసీ సర్వే ప్రక్రియలో పార్టీ, ప్రభుత్వపరంగా కాంగ్రెస్ అధినాయకత్వం చాలా సహకరించిందని అన్నారు.. అందుకు కృషి చేసిన ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు జాతీయ నాయకత్వానికి వేర్వురుగా లేఖలు రాశారు.

## బీఆర్ఎస్ విమర్శలు చేయడం
# అనవసరం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాజకీయాలు క్రమంగా వేడెక్కుతున్నాయి. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క తాజాగా బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేయడం అనవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులై, పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ "సంక్షేమ కార్యక్రమాలు, కులగణన, %ూజ% వర్గీకరణ వంటి అంశాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయన్నారు. ఈ కారణంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు.

మేము చేసి చూపించాం..

దీంతోపాటు ఉచిత బస్ సేవ, రేషన్ కార్డు, కులగణన, %ూజ% వర్గీకరణ సహా అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రతి దానికి ఉల్టా ప్రచారం చేస్తోందని సీతక్క విమర్శించారు. అసలు దేశంలో ఏ రాష్ట్రం కులగణన చేయలేదన్నారు. కానీ మన రాష్ట్రంలో కులగణన చేసి, దాని ఫలితాలను ప్రజలకు చూపించాం. బీఆర్ఎస్ చేయని పనులు మేము చేసినందున, వారు మాపై విమర్శలు చేయడం అనవసరమని వ్యాఖ్యానించారు.

అనేక మంది ఆసక్తి..

ఇంటి ఇంటికి తిరిగి సిబ్బంది పకడ్బందీగా సర్వే చేశారు. ఈ సర్వేలో కొన్ని అంశాలు తక్కువగా ఉన్నాయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ కామెంట్స్ చేస్తున్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీ గతంలో సర్వే చేసి వివరాలు పూర్తిగా బయట పెట్టలేదని మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం మేము చేస్తున్న పనులు, కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని సీతక్క తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం మేము చేస్తున్న కార్యక్రమాలు, బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారుతున్నాయని, అందుకే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని సీతక్క అన్నారు.

## కులగణన సర్వే వివరాలను కెసి వేణుగోపాల్‌కు అందజేశాం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (అక్షరం న్యూస్):**

కేసీ వేణుగోపాల్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి వక్‌మార్క, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, దీపదాస్ మున్షీ పాల్గొన్నారు. అయితే ఈ భేటీ అనంతరం.. సమావేశంలో చర్చించిన అంశాలను మీడియాకు వివరించారు భట్టి.కులాల గణనతోపాటు ఎస్సీ వర్గీకరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు, మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నారు. రాహుల్ గాంధీ కోరిక మేరకే రాష్ట్రంలో కుల గణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేలో దాదాపు లక్షలాది మంది సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కుల గణన సర్వే వివరాలను కెసి వేణుగోపాల్‌కు అందజేశామన్నారు. తెలంగాణలో కులగణన, ఎస్సీ వర్గీకరణపై త్వరలోనే భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. బహిరంగ సభలపై అధిష్టానంతో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పథకాలను పార్టీ పెద్దలకు వివరించాం అని తెలిపారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై తెలంగాణలో జరిగే బహిరంగ సభకు రాహుల్ ను ఆహ్వానించడంపై చర్చించినట్టు వెల్లడించారు.క ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న రేవంత్ రెడ్డి బృందం.. ఢిల్లీ పర్యటనలో భాగంగా రేపు కాంగ్రెస్ నేతలతో భేటీ కానుంది. రేపు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీనియర్ నేత రాహుల్‌తో సీఎం రేవంత్ బృందం భేటీ కానుంది.

# మణికొండ మున్సిపాలిటీలో రోడ్ల సమస్యకు పరిష్కారం చూపాలి

## ప్రజాభిప్రాయ సేకరణలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు


**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 06 / అక్షరం న్యూస్ :**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైన పట్టించుకునే నాధుడు కరువయ్యాడని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉపేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో వారు పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా ప్రజలు రోడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్నా అధికారులకు పట్టడం లేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా తిరుమల హిల్స్ రోడ్ నెంబర్ 12 కూడలిలో రోడ్డు పూర్తిగా పాడైందన్నారు. దీంతోపాటు బయో కాలనీ కూడలిలో రోడ్డు ఎగుడు దిగుడుగా మారి ప్రయాణాలకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. అంతేకాకుండా గోల్డెన్ టెంపుల్ పరిసర ప్రాంతాల్లోని రహదారికి మరమ్మతులు చేయకపోవడంతో పూర్తిగా ప్రజలకు అందుబాటులో లేకుండా మారిందని వివరించారు. జలమండలి వారు అభివృద్ధి పనుల నిమిత్తం తవ్వకాలు జరిపి తిరిగి మరమ్మతులు చేయకుండా వదిలేశారని ఆరోపించారు. ఈ మేరకు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తమ గోడులో వెల్లబోసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ గౌడ్, మాల్యాద్రి నాయుడు, అందే లక్ష్మణరావు, సంఘం శ్రీకాంత్,



మహమ్మద్ అక్రమ్, షేక్ షరీఫ్, ఆరిఫ్ మహమ్మద్, శ్రీనివాస్ చారి, సురేందర్, రాజు, భాష, శ్రీధర్, చంద్రశేఖర్, సుమనాలిని, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ..విద్యుత్ అధికారులకు అన్నారుగూడెం రైతులు వినతి..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 6 (అక్షరంన్యూస్)**

తల్లాడ, ఏన్కూర్ మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో పలు కరెంటు తో రైతాంగ సమస్యలపై పరిష్కారం కొరకు రైతులు అన్నారు గూడెం గ్రామస్తులతో కలసి వినతి పత్రం సమర్పించిన ఆపతి వెంకట రామారావు భాజపా నాయకులుతల్లాడ ఏనుకూరు మండలంలో వినియో విద్యుత్ వినియోగదారులకు జరుగుతున్న సమస్యల పరిష్కార వేదిక గురించి కనీసం మన మండలంలోని విద్యుత్ అధికారులు కనీసం సూచన ప్రాయమైన సమాచారం ఎవరికి ఇవ్వలేదని చెప్పారు. తల్లాడ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అన్నారు గూడెం గ్రామానికి గత 50 సంవత్సరాల క్రితం గ్రామంలో స్తంభాలు వేసి కరెంటు తీగలు తీయడం జరిగినది అవే స్తంభాలపై నేటి వరకు గృహ విద్యుత్తు కోసం సర్వీస్ వైర్లను తీసుకోవడం జరుగుతుంది కాలగమనంలో రోడ్డు అభివృద్ధి చెంది ఎత్తు పెరుగుతూ గృహాల సంఖ్య పెరుగుతూ సర్వీస్ వైర్ రోడ్డుకి అడ్డంగా తీసుకోవడం జరిగినది రవాణా సౌకర్యం లో రైతులు వినియోగించే టాక్టర్ ద్వారా మరియు లారీల ద్వారా రైతుల ధాన్యం తోలుకోవడానికి,స్కూల్ విద్యార్థుల కోసం వచ్చేటటువంటి బస్సులకు నిత్యం ఈ వైర్లు తగులుతూ రోజువారి గా పలు సమస్యలు ఏర్పడుతూ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి ఈ సమస్యను పరిష్కరించడం కోసం స్తంభాల ఎత్తు పెంచాలిఎత్తు స్తంభాలు వేయటం రెండు వైపులా స్తంభాలు వేసి సర్వీసు వైర్లను రోడ్డుకి అడ్డంగా లేకుండా చేసి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.అన్నారుగూడెం గ్రామానికి పూర్తిస్థాయి
లైన్ మెన్ అందుబాటులో ఉంచాలని,
రైతుల వ్యవసాయ కలక్షన్లు ట్రాన్స్ఫర్ చేసుకునే విషయంలో ట్రాన్స్ఫర్ ప్రక్రియను సరళతరణం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.
అనంతరం అధికారులు స్పందించి ప్రజలకు
చేరువ అయ్యేఅంశాలను తక్షణమే పరిష్కారం చేస్తామనిహామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ఆపది వెంకట రామారావు కట్టా ఖాదర్ బాబా ఎల్లంకి సుధాకర్ గ్రామస్తులు చీకటి వెంకటేశ్వర్లు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పై తప్పుడు ఆరోపణ మానుకోవాలి..

**తల్లాడ మండలంలో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన అధ్యక్షుడు కాపా సుధాకర్..**
**జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి .కిరణ్ కుమార్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6( అక్షరంన్యూస్)**
గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడుతున్నటువంటి వ్యక్తి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ని వ్యక్తిపై ఇలాంటి అబండాలు వేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు హెచ్చరించారు.అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఏవైతే ఆరోపణలు చేస్తున్నారో ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న తల్లాడ మండల అధ్యక్షులు: అని అవి అవాస్తవం ఒక విధంగా చూస్తే తమరే ఆ సామాజిక వర్గం ఈ సామాజిక వర్గం అని చెప్పేసి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.95% మా జనాభా 5% శాతం వాళ్ల జనాభా అని రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది మీరు.అది మీరు మానుకుంటే బాగుంటది. లేనియెడల మీపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి.ఇంకొక విషయం మీరు ఏదైతే గొప్పలు చెప్పుకునే పార్టీ సభ్యత్వాలు చేర్పించిన ఘనత నాది అని చెప్పేసి చెప్పుకుంటున్నారు. ఒక్కొక్క సభ్యత్వానికి 50 రూపాయలు రుసుము తీసుకున్న మాట వాస్తవమా కాదా? ఆరోపించారు. తప్పంతా మీ వైపు పెట్టుకొని దానికి పార్టీనియమ నిబంధనల ప్రకారం మిమ్మల్ని దూరంగా పెడితే మండల అధ్యక్షుడు పై అభండాలు వేయడం సరైన పద్ధతి కాదు ఇప్పటినుంచి మీ పద్ధతి మార్చుకోకపోతే. పార్టీ క్రమశిక్షణ నియమావళి చర్యలు తీసుకోవడం తప్పదని జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్ హెచ్చరించారు



# దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించుట కోసం ఎంపిక శిబిరాలు నిర్వహణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహణ..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ 6 (అక్షరంన్యూస్)**
జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుటకు ప్రత్యేక ఎంపిక శిబిరాలను ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 10న ఖమ్మం ఎన్.ఎస్.పి. క్యాంప్ రోడ్డులోని రోటరీ క్లబ్ లో, ఫిబ్రవరి 11న సత్తుపల్లి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఫిబ్రవరి 12న మధిర రైతు వేదికలో, ఫిబ్రవరి 13న వైరా రైతు వేదికలో, ఫిబ్రవరి 14న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం గురువైగూడెం రోడ్డు కూసుమంచి రైతు వేదికలో ప్రత్యేక ఎంపిక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఎంపిక శిబిరాలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతాయని అన్నారు. వయోవృద్ధులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, అలాగే శారీరక దివ్యాంగులకు అవసరమగు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్, కృత్రిమ అవయవాలు అలింకో సంస్థ నిపుణుల సహకారంతో అర్హులకు అందజేయడం కోసం ఎంపిక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందుటకు 16 సంవత్సరాలు పైబడి 80 శాతం వైకల్యం ఉన్నవారు, వయో వృద్ధులు సంవత్సర ఆదాయం లక్షా 80 వేలు, శారీరక దివ్యాంగులు 2 లక్షల 70 వేలు ఆదాయం మించకుండా ఉండాలని, శిబిరానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, వయస్సు ధృవీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బి.పి.ఎల్. రేషన్ కార్డు, వైకల్యం ధృవీకరణ పత్రం వెంట తీసుకొని రావాలని, అర్హత వైకల్యం గల దివ్యాంగులు మాత్రమే హాజరు కావాలని, అర్హత లేని శారీరక దివ్యాంగులు, ఇతర కేటగిరి దివ్యాంగులు వచ్చి క్యాంపు వద్ద ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన . రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మెన్ ముువ్వా విజయ బాబు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**
ఖమ్మం స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్ నందుఇరిగేషన్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి కుమారుని రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించారు.వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలేసి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ బాబు ఆశీర్వదించారు.



# 26 వ వార్డ్ లో ఘనంగా ఎస్సీ వర్గీకరణ సంబరాలు



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని 26 వార్డులో గల కుక్క సౌజన్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎస్సీ మాదిగ మహిళలందరూ పాల్గొంటూ శాసనసభలో జరిగిన ఎస్సీ వర్గీకరణ లో భాగంగా మాదిగలకు 9% రిజర్వేషన్ రావడానికి శాసనసభ ఆమోదం తెలపడం పట్ల పెద్దపెల్లిలోని ఎస్సీ మాదిగలు సంబరాలు జరుపుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా కుక్క సౌజన్య మాట్లాడుతూ ఎస్సీ మాదిగ వర్గానికి 9% రావడం స్వాగతిస్తున్నామని ఈ వర్గీకరణ ముందు భవిష్యత్తు తరానికి ఉద్యోగరీత్యా రాజకీయ రిత్యా ఎదుగుదల రీత్యా ఉపయోగపడుతుందని దేశంలోని ఎస్సీ వర్గీకరణ శాసనసభలో ఆమోదం తెలపడంలో మొదటి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ముందుంది అని ఈ మంచి కార్యక్రమాన్ని శాసనసభలో ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఎస్సీ మాదిగల తరపున ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో కుక్క రజిత కొండ్ర కృష్ణవేణి నీలమ్మ పద్మ భూమమ్మ కాంతమ్మ లచ్చమ్మ సరోజ శారద తులసి పద్మ సుజాత సంధ్య నర్సక్క శోభ తదితరులు పాల్గొన్నారు

## సీఎల్పీ మీటింగ్ లో రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో గురువారం ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సి ఎల్ పి సమావేశంలో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు .రాజ్ ఠాకూర్ హాజరయ్యారు.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్షతన, జరిగిన సీఎల్పీ సమావేశంలోఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీప దాసున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో కలసి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**గ్రౌండ్ లెవెలింగ్ చేసి వెంటనే ఎర్ర మట్టి వేయాలి..**
**వర్షపు నీరు నిల్వకుండా డ్రైయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు..**
**వివిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ఫి/బ్రవరి 6 (అక్షరంన్యూస్)**
రఘునాథ పాలెం, ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి విద్యార్థులు ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రౌండ్ లో ఉన్న పెద్ద చెట్లను తొలగించవద్దని, అక్కడ కూర్చోని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్ లోకి రాకుండా డ్రైయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక అందించాలని అన్నారు. పాత భవనాల డిమాలిషన్ కు సైతం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ ఉందని అధికారులు తెలిపారు. గ్రౌండ్ లో ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,
కోచ్ ఆదర్శ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థినులకు అభినందనలు.

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సీఎం కప్ ఫుట్ బాల్ పోటీ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)

క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్ లో సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిసారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో జరిగే అనేక పోటిలలో సైతం రాణించి మంచి ఫలితాలు సాధించాలని, క్రీడాకారులకూ అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఆదర్శ కుమార్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు..





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**రోగులకు స్వాంతన కలిగించేలా వైద్యులు సేవలు అందించాలి...**

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్..**





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ 6 (అక్షరంన్యూస్)**

సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.సి.డి. విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్.సి.డి. క్లినిక్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), రొమ్ము, నోటి క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండెపోటుకు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, వ్యాధి గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారించి పని చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ వార్డు, ఫిజియోథెరపీ, మందులు అందించే గది, క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడ ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి మొత్తం తిరిగి భవనాలను పరిశీలించారు. కావాలసిన వసతి ఏర్పాట్లపై పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. హాస్పిటల్ వద్ద ప్రధాన గెట్ ప్రక్కన పార్కింగ్ స్థలం, సఖి కేంద్రం ప్రక్కన విశాలమైన పార్కింగ్ తో ఇన్, అవుట్ గేట్లతో నిర్మాణాలకు అధికారులకు కలెక్టర్ మ్యాపింగ్ చూపెట్టారు. అనంతరం హస్పిటల్ ప్రాగంణంలో సఖి కేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. కోర్టు కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ రాంబాబు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**

నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ ను గురువారం తనిఖీ చేసారు.ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్ లో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గది, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ లను, గోడౌన్ వద్ద బందోబస్తును పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.







## భవన నిర్మాణ సామాగ్రి తో ప్రజలకు ఇబ్బందులు కల్గించొద్దు... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**

భవన నిర్మాణ సామాగ్రిని రహదారులపై ఉంచి, ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. వైరా రోడ్ లో భవన నిర్మాణాలు జరిగే చోట, రోడ్లపై ఇసుక తదితర నిర్మాణ వస్తువులు వేయడాన్ని గమనించిన కలెక్టర్ స్పందించి హెచ్చరిక చేశారు. భవన నిర్మాణ వస్తువులు, భవన వ్యర్థాలు రోడ్లపై వేయడంతో ప్రజలకు అసౌకర్యంతో పాటు, ప్రమాదాలకు ఆస్కారం ఉందని కలెక్టర్ అన్నారు. వీటిపై మునిసిపల్ అధికారులు జరిమానా విధించడంతో పాటు, చట్టరిత్యా చర్యలు చేపడతారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుమార్ గౌడ్ ఘనంగా సన్మానం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/ (అక్షరం న్యూస్) ఫిబ్రవరి 06:**

రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లాకేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో 71వసీనియర్ పురుషుల అంతర్ జిల్లాల కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలో మహబూబాబాద్ ఎనిర్మల్ జట్ల మధ్య పరిచయ వేదికలో జనగామజిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై కుమార్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కౌడగాని మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలని వారు అన్నారు, అనంతరం జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్ గౌడ్ ను తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రెటరీ జగదీష్ యాదవ్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు

## ఉద్యాన శాఖ అవార్డ్‌ను జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు అందజేత..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర ఉద్యాన శాఖ ఈ నెల 4న నిర్వహించిన గార్డెనింగ్ ఫెస్టివల్ లో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఉత్తమ గార్డెనింగ్ అవార్డ్ ను అందుకుంది. అట్టి అవార్డ్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా ఉద్యానవ అధికారి ఎం.వి. మధుసూదన్ కు గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో అందజేశారు. ఈ సందర్భంగా సెరికల్చర్ డిడి ముత్యాల రావు, ఉద్యాన సాంకేతిక అధికారిణి వి. అనితశ్రీ, ఉద్యాన అధికారిణి సి. అపర్ణ, సిబ్బంది హసీనా తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి రామోజీ రమేష్...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 ( అక్షరంన్యూస్)**

ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్, గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డిఎస్పీ యు. వెంకన్న బాబు, ఇన్స్పెక్టర్లు సిహెచ్. శ్రీనివాసరావు, ప్రసాద రావు, ఏ ఎస్సై శ్రీనివాసరావు లు వున్నారు.

## జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా యెర్రా కామేష్ నియామకం

**నియమించిన జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్.**

హైదరాబాద్ / ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ – : జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన న్యాయవాది, సీనియర్ రాజకీయ నాయకులు యెర్రా కామేష్ ను నియమిస్తూ జైభీమ్ రావు భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ జేబీపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక నూతన రాజకీయ శకానికి నాంది పాలకనుందని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరి చేయడానికి దానిపై ఉద్యమాలు చేపడతామని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ..ప్రజా ధనాన్ని దోచుకు తింటున్న అధికారులపై, వారికి పరోక్షంగా సహకరిస్తున్న అధికార పార్టీ రాజకీయ నాయకులపై చట్ట ప్రకారం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. అదేవిదంగా జనాభాలో 90 శాతానికి పైగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా జేబీపీ పార్టీ కృషి చేస్తుందని, తను ఏరోజు అధికారం కోసం వెంపర్లాడలేదని 20 సంవత్సరాలకు పైగా రాజకీయ జీవితంలో ఎప్పుడూ ప్రతిపక్షంలోనే ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వంపై రాష్ట్ర స్థాయి ఉద్యమాలు చేపడుతామని తెలిపారు.



# వైరా మున్సిపాలిటీ పరిధిలో
# నిర్బంధ పన్నుల వసూళ్లు ఆపాలి..



**మున్సిపాలిటీ పేరుతో వీలీన గ్రామాల పేదలకు పన్నుల భారం తగ్గించాలి..**

**సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్**

**వైరా మున్సిపాలిటీ కమీషనర్ వేణుకు వినతి..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**

వైరా చుట్టు ప్రక్కల ఉన్న ఐదు గ్రామాలు లాలాపురం, పల్లిపాడు, దుద్దెపూడి, సోమవారం గండగలపాడు గ్రామాలను మున్సిపాలిటీ పేరుతో వైరాలో కలపడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు పన్నుల భారం తప్పా, అదనంగా వచ్చిన ప్రయోజనం ఏమీ లేదని, కొత్తగా ఏర్పాటు అయిన మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేయాల్సిందిపోయి ప్రజలపై పన్నుల భారం మోపటం సరైన పద్ధతి కాదని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ విమర్శించారు. గురువారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో ఇంటి పన్నుల భారం తగ్గించాలని, స్థానిక సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను గురించి ఆలోచించకుండా రాజకీయాల కోసం పాలకులు చూస్తున్నారని, ఇంటి గదులు, ఇంటి నిర్మాణ వైశాల్యంతో పని లేకుండా రెండు గదులు ఉన్న చిన్న, చిన్న ఇండ్లకు కూడా వేల రూపాయలు ఇంటి పన్ను వసూళ్ళ చేస్తున్నారని విమర్శించారు. పార్టీ ఆధ్వర్యంలో గతంలో నిరసన వ్యక్తం చేసినప్పుడు మున్సిపాలిటీ అధికారులు సర్వే చేసి ఇంటి పన్నులను తగ్గించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పి మళ్ళీ పాత పద్ధతిలో ఇంటి పన్ను వసూలు చేయటం సమంజసం కాదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అంతర్గత రోడ్లు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, అలాగే ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, కెవిసియం కళాశాల వెనుక ఏరియాలో వీది లైట్లు ఎర్పాటు చేయాలని, రాజశేఖర్ నగర్ రోడ్డు వెడల్పు పేరుతో స్థానికులు ఇంటి నిర్మాణం కూల్చడం ఆపాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వెంటనే స్పందించి మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ కమీషనర్ వేణుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు మచ్చా మణి, పారుపల్లి కృష్ణారావు, మల్లేంపాటి రామారావు, కొంగర సుధాకర్ , ఎస్.కే నాగుల్ పాషా, గుమ్మా నరసింహారావు, కామినేని రవి, సంక్రాంతి పురు షోత్తం, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, రుద్రా క్షుల నరశింహాచారి, పాపగంటి రాంబాబు, పాసం గులపాటి చలపతిరావు, మచ్చా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## పులిగుండాల సందర్శించిన
## జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులు




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ మధిర 6 (అక్షరంన్యూస్)**

ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా ఫీల్డ్ విజిట్లో భాగంగా జడ్పిహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులు సుమారు 195 మంది మూడు ఆర్టీసీ బస్సులలో బయలుదేరి పెనుబల్లి మండలంలోని కనకాల రేంజ్ లో గల పులిగుండాల సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటనలు విజయవంతంగా పూర్తి చేశారు పులిగుండాలలోని ప్రకృతి సౌందర్యాన్ని,రిజర్వాయర్, అటవీ వృక్ష జంతుజాలాన్ని విద్యార్థులంతా ఆసక్తిగా సందర్శించారు. ట్రెకింగ్ లో ఆనందంగా పాల్గొన్నారు. అటవీ శాఖ నుంచి ప్రత్యేకంగా డిఆర్ఓ సురేష్ కుమార్ , వారి సిబ్బంది, ఖమ్మం జిల్లా జెసిడివో శ్రీమతి తులసి , ఖమ్మం జిల్లా పీఎం శ్రీ స్కీం బాధ్యులు భాను ప్రకాష్ , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రకృతిలో అడవుల ప్రాముఖ్యతని, జీవ జలాల మనుగడను, జీవవైవిధ్యాన్ని, జలవనరులను సంరక్షించుకోవడం ,ప్లాస్టిక్ లేని జీవితాన్ని గురించి డిఆర్ఓ సురేష్ కుమార్ విద్యార్థులకు చక్కగా వివరించారు .జి సి డి ఓ తులసి విద్యార్థులనుద్దేశించి బాలికలు ప్రభుత్వం కల్పించే సదుపాయాలని ఉపయోగించుకుంటూ సమర్థంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ కి, ఏఎంఓ రవికుమార్ కి ,సీఎంఓ రాజశేఖర్ కి, జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణ కి, మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ కి, భోజన ఏర్పాట్లను అద్భుతంగా నిర్వహించిన సతీష్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జగన్నాధపురంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం

**( పెద్దమ్మ గుడి ) పూజల్లో పాల్గొన్న .. రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**





**భద్రాద్రి కొత్తగూడెం/ పాల్వంచ ఫిబ్రవరి (6) (అక్షరంన్యూస్)**

పాల్వంచ మండలం పరిధిలో కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనక దుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి )లో గురువారం జరిగిన పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసారు. ఈ నెల 10 తేదీన పెద్దమ్మ గుడి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట, దాత నూతక్కి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్మించిన కళ్యాణ మండపం, అన్నదాన సత్రంల ప్రారంభోత్సవానికి సంబందించిన పూజా కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్. టి. ఏ సభ్యులు బాధర్ల జోషి, బానోత్ బాలాజీ, మాలోత్ నందా నాయక్, కొండం పుల్లయ్య, దేవా, ఆరుద్ర వెంకన్న, బాధర్ల నాగేశ్వరరావు, మహిపతి శ్రీను, కుమార్, నూతక్కి శ్రీనివాసరావు, గంధం వెంగళరావు, జనార్దన్ రెడ్డి, గంధం పెద్ద రామయ్య, గంధం సోమయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపునకు గురైన ఇండ్లకు
# ఇంటి పన్నును రద్దు చేయాలి...

**సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు డిమాండ్...**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**

వరద ముంపునకు గురైన ఇండ్లకు ఇంటి పన్నును రద్దు చేయాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మున్సిపల్ కమిషనర్ కు వరద ముంపునకు గురైన ఇండ్లకు ఇంటి పన్నును రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు మాట్లాడుతూ గత సంవత్సరం 2024 సెప్టెంబర్ లో కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వరద ఉప్పొంగి ఖమ్మం నగరంలో చాలా ప్రాంతాలలో కవి రాజు నగర్, రామన్నపేట, దానవాయిగూడెం, సారధి నగర్, వెంకటేశ్వర నగర్, పద్మావతి నగర్ ,బొక్కల గడ్డ, కాలువొడ్డు, మోతీ నగర్ రంగనాయకుల గుట్ట, పంపింగ్వెల్ రోడ్డు , సుందరయ్య నగర్ ,పెద్దమ్మ తల్లి గుడి ఏరియా, ప్రకాష్ నగర్, దంసలాపురం, ఇట్టి ఏరియాలలో నీరు ఇండ్లలోకి చేరి ఇంటి చుట్టూ ఉన్న ప్రహరీ గోడలు కూలి ప్రహరీ గోడలు కూలిన తర్వాత ఇండ్ల లోపలికి నీరు చేరి ఇంటి లోపల ఉన్న సామాగ్రి మొత్తం మంచాలు ,సోఫాలు ఫ్రిజ్లు, కూలర్లు ,బట్టలు, బియ్యం, ద్విచక్ర వాహనాలు, సుమారు 100% ఇంటిలో ఉన్న సామాన్లు మొత్తం వర్షపు నీరుకి వర్షపు నీరులో వచ్చిన బురద తోటి నిండిపోయి మొత్తం కూడా సామాగ్రి ఆగం అయిపోయినాయి. ఆ దెబ్బతో ప్రజలందరూ కూడా చాలా నష్టపోయారు సుమారు మూడు నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది ఇండ్లు కూలిపోయినాయి. ఇండ్లు కూలిపోయిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అలాగే ఇట్లాంటి ఇండ్లన్నీటికి ఇంటి పన్నును రద్దు చేయాలని. ఆస్తి నష్టపోయిన వారికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని కేవలం ప్రభుత్వం 16,500 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆ 16,500 కూడా ఇంకా కొంతమందికి అందలేదని సెకండ్ లిస్టులో ఉన్న పేర్లు అందరికీ 16,500 వేయలేదని మున్సిపాలిటీ నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కి రెండవ లిస్టు అందలేదని రెండో లిస్టులో పేర్లను వారందరికీ వెంటనే 16,500 వేయాలని వారు కమిషనర్ ని కోరడం జరిగింది. ?

ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్య ను పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్ నవీన్ రెడ్డి, భూక్య శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్ ,పత్తిపాక నాగ సులోచన, 35వ డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం డివిజన్ నాయకులు ఎల్లంపల్లి వెంకట్రావు, బజ్జూరి రమణారెడ్డి,షేక్ సైదులు, జే వెంకన్న బాబు, కూరపాటి శ్రీను, సిహెచ్ వీరభద్రం, షేక్ హిమామ్, యర్రా రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీరు సాఫీగా ప్రవహించేలా యుద్ధ
## ప్రాతిపదికన కాలువలో పూడిక తీయండి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మురుగు నీరు సాఫీగా ప్రవహించేలా యుద్ధ ప్రాతిపదికన కాలువల్లో పూడిక తొలగి%శీ%చాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. గురువారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో పర్యటించారు. ముందుగా 23 వ డివిజన్ భీముని పట్నం సందర్శించి మురుగు నీటి కాలువను పరిశీలించారు. . మురుగు నీటి కాలువల్లో యంత్రాలతో శుభ్రం చేయడానికి వీలుగా కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగి%శీ%చి పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం 25 వ డివిజన్ టీచర్స్ కాలనీ లో పర్యటించారు. టీచర్స్ కాలనీ లో ఉన్న పార్క్ ను పరిశీలించారు. పార్క్ లో ఆసాంఘీక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పార్క్ లో చెత్త వేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పరిసరాల వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పార్క్ లో మొక్కల సంరక్షణ, భద్రత చూడడానికి సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. మురుగు నీటి కాలువను శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ నిర్మించుకోకుండా నేరుగా కాలువల్లో మల వ్యర్థాలు వదులుతున్న వారికి హెచ్చరిక నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

ఆ తరువాత శారదా నగర్ నర్సరీ సందర్శించారు. నర్సరీ లలో పెరుగుతున్న మొక్కల వివరాలు తెలిపే బోర్డులను ప్రదర్శించాలని అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. వచ్చే వర్షాకాలంలో నాటడానికి అవసరమైన మొక్కల జాబితా ఇప్పుడే తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం గోదావరి ఖని బస్ స్టాండ్ వద్ద ఉన్న నైట్ షెల్టర్ సందర్శించారు. షెల్టర్ లో భద్రత కోసం సి సి కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. షెల్టర్ ను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని ఫ్యాన్లు , విద్యుత్ దీపాలు పని చేసేలా చూడాలని అన్నారు. నైట్ షెల్టర్ ఏర్పాటు చేసిన ప్రయోజనం నెరవేరడానికి ఎవరినీ ఎక్కువ రోజులు ఉంచ రాదని , తాత్కాలిక బస కోసమే ఉపయోగించాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , డి ఇ జమీల్ , ఎ . ఇ. తేజస్విని , మెప్మా టి . ఎం. సి . మౌనిక ఉన్నారు.

## రూరల్ మండలంలో
## బిఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్

**మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న బి ఆర్ ఎస్ నాయకులు..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**


పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ షేక్.దావూద్, మండల బి.ఆర్.ఎస్ నాయకులు పప్పుల.రమణ మరియు పలు బి.ఆర్.ఎస్ కుటుంబాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆద్వర్యంలో హైదారాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సుర్,షేక్ కరీం,షేక్ యాకుబ్ పాషా, హైమత్ షేక్, పప్పుల ఫణి కుమార్,మధు,షేక్ దాదాసాహెబ్, షేక్ అజహర్, షేక్ మౌలాలి,షేక్ సుభాని తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.



## గిరిజన ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు
## కేంద్రం చేపడుతున్న ప్రణాళికలేంటి..?

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**



ఖమ్మం:తెలంగాణలోని గిరిజన ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటిని పైపులైన్ల ద్వారా సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికను అమలు చేస్తోందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. ప్రధానమంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ నిర్వహణ గురించి అడిగారు. దీనికి కేంద్ర జల్ శక్తి సహాయ మంత్రి వి.సోమన్న లిఖితపూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం తెలంగాణలో 924 గిరిజన గ్రామాలు (40 శాతం ఎస్టీ గృహాలు ) ఉన్నాయని తెలిపారు. నీ టి సరఫరా మరియు సాంకేతిక అంశాలను రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలు, మిషన్ భగీరథ ఆధ్వర్యంలో పర్యవేక్షణ కొనసాగుతో%శీ%దని అన్నారు. 883 గ్రామాలు ఎ%శీ% వీఎస్, ఎస్వీఎస్ పథకాల కింద ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరపున కావలసిన సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా వివరించారు.

## కత్తరమళ్ళ రమేష్ కు జాతీయ అవార్డు....



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రెండుసార్లు ప్రజాప్రతినిధిగా.. గత 30 సంవత్సరాల నుంచి ప్రజాసేవ చేస్తూ... దళిత జాతి అభ్యున్నతి అభ్యున్నతి కోసం.. అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు వెళుతూ.. వేద అట్టడుగు వర్గాల కోసం ఒక గొంతుకై పనిచేస్తున్న... మాజీ కార్పొరేటర్ కత్తెర మల్ల రమేష్ ను. భారతీయ దళిత సాహిత్య అకాడమీ.. న్యూఢిల్లీ .. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక చేశారు. ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన కత్తెర మల్ల రమేష్ రెండుసార్లు కార్పొరేటర్ గా విజయం సాధించారు. ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# యాదవుల ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి ..

### పాలేరు నియోజకవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6( అక్షరంన్యూస్)**
యాదవులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని, కావాలని తమ వ్యక్తిగత స్వార్థం కోసం యాదవులను వాడుకోవద్దని, మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజకీయాలు మన దగ్గరకు వస్తాయని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ముఖ్య అతిథులు అఖిల భారత యాదవ మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్.టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, యాదవ్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్డా: వాకదాని పుల్లారావు, . .లింగమంతుల పెద్దగట్టు జాతర అధ్యక్షులు పోలేపల్లి నరసయ్య పేర్కొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కూసుమంచిలో పాలేరు నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. వందలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ నీడన ఉత్తర భారత దేశంలో యాదవులు ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, ఎంపీలుగా పనిచేశారని, ప్రస్తుతం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని, యాదవ మహాసభ చేపట్టిన కార్యక్రమం ద్వారానే 1992 -93 లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు ఏర్పడ్డాయని, 2006లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటయిందని, గత ప్రభుత్వం గొర్రెలకు డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిందని, అవినీతి అధికారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వమే మోసం చేయించిందని ఆరోపించారు. అప్పుడు అడగలేని కొందరు పెద్దలు తమ వ్యక్తిగత స్వలాభం కోసం యాదవులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, అవి మానుకోవాల్సిందిగా హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కడ యాదవులు పోటీ చేసినా, ఐక్యంగా ఇతర బీసీ వర్గాలను కలుపుకొని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గొర్రెల పెంపకం దారుల యాదవుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు విన్నవించడం జరిగిందని, భవిష్యత్తులో భారీ కార్యక్రమం చేపట్టి మన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా వక్తలు పిలుపునిచ్చారు. ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని, ఎన్ఎల్ఎం స్కీం లో బ్యాంకు గ్యారంటీ లేకుండా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పార్టీ యాదవులకు నిధులు మంజూరు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సముచితమైన ప్రాధాన్యత నివ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం అఖిల భారత యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షులు, కార్యదర్శులుగా భారీ నాగేశ్వరరావు, కాకర్ల రాము, నేలకొండపల్లి మండలం మల్లెబోయిన శ్రీనివాస్ , మన్నె కృష్ణ, ఖమ్మం రూరల్ మండలం నడికొప్పుల గోపరాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి సతీష, డిసిసిబి డైరెక్టర్ నూకల సైదులు యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్, మొ రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు భారీ సురేష్. పుట్ట ఉపేందర్. సత్తి వెంకన్న.చంద్రకాని రమణ,లిక్కి కృష్ణారావు యాదవ్, మారుతి ఎట్టయ్య, శీలం రవి, చెన్ను వెంకటరమణ జక్కుల యాదగిరి వేల్పుల సుశీల దాసరి వెంకన్న మన్నె కృష్ణయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి లో రేవా అధ్యక్షుడు రామ్ కిషన్ జన్మదినోత్సవ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి రామగుండం విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆకుల రామ కిషన్ జన్మదినోత్సవ వేడుకలు టౌన్షిప్లోని శాతవాహనలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాలు అధ్యక్షత వహించగా రామ్ కిషన్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మ దినోత్సవాన్ని మాజీ రిటైర్డ్ ఉద్యోగుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎన్ టి పి రామగుండంలో 50 సంవత్సరాలుగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన తమకు ఎన్టిపిసి ఇంకా కొన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రస్తుత ఐఎన్టీయూసీ గుర్తింపు యూనియన్ నేత బాబర్ సలీం పాషా తమకు కార్యాలయం ఇప్పించడానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం తమకు పెన్షన్ స్కీం అందజేయాలని ఆయన కోరారు. విషయంలో తాము సుదీర్ఘకాలం పోరాటం చేస్తూనే ఉన్నామని చెప్పారు. కనిస పెన్షన్ 7000 ఉండాలని తీర్పును అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ దుర్గం నరసయ్య చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ మంగళంపల్లి రామ్ నారాయణ డి పోచన్న సత్యనారాయణ ఏ డేల్లి వెంకటేశ్వర్లు కమిటీ ప్రతినిధులు రాజయ్య సంజీవరావు కొలిపాక మల్లయ్య మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే వేసవిలో త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు



**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్**
రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.మన జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నివేదిక ముందుగానే అందించాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇంట్రాలో లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఏదైనా ఆవాసాలకు గ్రిడ్ వాటర్ అందడం లేదా వంటి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టు లలో త్రాగు నీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయింటైన్ చేయాలని, దీనికి సంబంధించి సమాచారం ఎప్పటికప్పుడు తనకు అప్డేట్ చేస్తూ ఉండాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సంబంధించి లీకేజిలు, పంప్ మరమ్మత్తు ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మిషన్ భగీరథ నిర్వహణకు సంబంధించి ఏవైనా పనులు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రతిపాదించి ఈనెల 12 తారీఖు లోపు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ చేపట్టాల్సిన చర్యల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని అన్నారు.అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో సుల్తానాబాద్ మున్సిపాలిటీ పై సమీక్షిస్తూ పట్టణంలో పురోగతి లో ఉన్న 3 ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి నీళ్ళు తీసుకునేలా పనులను పూర్తి చేసి ఫిబ్రవరి 28 నాటికి వాటి నుంచి త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఈ ఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్ , ఈ ఈ గ్రిడ్ పూర్ణచందర్ , డి. ఈ లు , ఏ. ఈ .లు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఎన్ఎస్పి కాలువలో ట్రాక్టర్ బోల్తా.. యువకుడు దుర్మరణం.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/వైరా ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**
కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఎన్ఎస్పి కాలువలో పడి యువకుడు దుర్మరణం పాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది.స్థానికులు పోలీస్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన తడికమల్ల దానియేలు మాజీ సర్పంచ్ కుమారుడు తడికమల్ల రవి 30 ట్రాక్టర్ నడుపుకుంటూ పెద్ద మునగాల వైపు ఉన్నటువంటి ఎన్ఎస్పి కాలువ మీద వెళ్తుండగా ప్రమాదవశాత్తుట్రాక్టర్ ఎన్ఎస్పి కాలువలో పడటంతో రవి ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అదే ట్రాక్టర్ మీద మరో ఇద్దరు యువకులు రవితో పాటు ప్రయాణిస్తుండగా వారు ప్రమాదం నుంచి బయటపడి ఊపిరి పీల్చుకున్నారు.గ్రామంలో మాజీ సర్పంచ్ కుమారుడు రవి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయల అలుముకున్నాయి.మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ సంఘటన వద్దకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు.ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రవి భౌతిక కాయానికి నివాళులర్పించిన ప్రముఖులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**
మండలంలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తడికమల్ల దానియేలు కుమారుడు తడికమల్ల రవి 30 ట్రాక్టర్ ప్రమాదంలో గురువారం మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వాసిరెడ్డి రామనాథం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతా సుధాకర్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు గ్రామస్తులు భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దానియేలు కుటుంబ సభ్యులను ఓదార్చే మృతుడు రవి భార్య పిల్లలను నాయకులు ఓదార్చారు.ఈ సందర్భంగా రవి భౌతిక గాయం వద్దకు గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు భారీ స్థాయిలో చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు.ప్రముఖుల కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు.

## కుష్టు వ్యాధి పై విద్యార్థులకు అవగాహన



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 6 అక్షరం న్యూస్:**
మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో పెద్దపల్లి జిల్లా డిప్యూటీ పార మెడికల్ ఆఫీసర్ బి.దేవిసింగ్ హెల్త్ ఏ క్షేటెన్షన్ ఆఫీసర్ కె. శ్రీనివాస్ వినీత్,పి.హెచ్.సి. శ్రీరాంపూర్ ఎస్ భాగ్యలక్ష్మి పబ్లిక్ హెల్త్ నర్స్ వారి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రిసెంట్ పాఠశాలల అధినేత శ్రీ సయ్యద్ వజహతుల్లాహ్ అయాజ్ సీఈవో సయ్యద్ తహబిలాల్ ఎండి జమీరుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఇది వచ్చే ముందు వచ్చిన తరువాత ఎలాంటి లక్షణాలు ఉంటాయో విద్యార్థులకు వివరించారు.ఇది తెల్ల మచ్చగా ఉండి రాగి కలర్లో వుంటుందని దీనిపైన వెంట్రుకలు వుండవని చెమట నిలువ దని వారన్నారు.ఎలాంటి లక్షణాలు ఎవరికైనా కనబడితే వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చూపించుకుంటే ఉచితంగా ట్రీట్మెంట్ ఇస్తారని తెలియజేశారు.ఈ విషయాలను మీరు మీ బంధువులకు స్నేహితులకు మీ ఇంటి చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులకు బోధించారు. దీనిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు పుష్టి కరమైన ఆహారము తీసుకోవాలని సమయం తప్పకుండా వ్యాయామ చేయాలని తద్వారా వ్యాధి నిరోకశక్తి పెరిగి తద్వారా దీని బారి నుండి రక్షించుకోవచ్చు నీ అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎస్ సరోజన ఏఎన్ఎం శ్రీరాంపూర్ ఎస్ మౌనిక ఆశ వర్కర్ శ్రీరాంపూర్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ నసిర్ , అకడమిక్ ఇన్చార్జి జాఫర్ జర్నలించార్జి షబీనా మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగం, సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు పెంచాలి..



**రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం..**
**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**
కొణిజర్ల:- కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ రంగం సంక్షేమ రంగాలకు అవసరమైన మేరకు నిధులు కేటాయింపులు పెంచాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు అన్నారు. గురువారం కొణిజర్ల మండలం సింగారయపాలేం లో తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ రంగం కు ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్లు, ఫసల్ భీమా కు మూడు వేల కోట్ల రూపాయలు గంత కంటే కోత పెట్టాడం పై బడ్జెట్ పత్రాలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు మాట్లాడుతూ వ్యవసాయ , గ్రామీణాభివృద్ధి, సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు తగ్గించి, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించే విధంగా బడ్జెట్ ఉందని అన్నారు, వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిద్దె రామారావు, వడ్లమూడి మధు, రామకృష్ణ మట్టా వెంకటేశ్వరరావు,అనుమోలు వెంకటేశ్వరరావు, బుజ్జి,జాజివేలి, వెంకన్న, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

### శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలకు సెలవుదినంగా ప్రకటించాలి... ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరధ్ నాయక్.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6( అక్షరంన్యూస్)**
కల్లూరు మండల పరిధిలోని హనుమా తండా గ్రామంలో కల్లూరు మండల అధ్యక్షుడు బానోత్ నందు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా నంగార భేరి లంబాడి హక్కుల పోరాట సమితి.ఖమ్మం జిల్లా అధ్యక్షుడు.ధర్మసోత్.దశరథ్ నాయక్. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దశరథ్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.గిరిజనుల ఆరాధ్య దైవమైనశ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్.286వా జన్మదిన వేడుకలకు. ఈనెల.15.2.25 నా. సెలవు దినంగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాకు కోరినారు. అదేవిధంగా భారతదేశంలో గిరిజనులు18 కోట్లు మంది ఉన్నారని వారు అన్నారు. వారు బంజారా భాష మాట్లాడతారని అదే గోర్ బోలి భాష అని ఆ భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి. లిపిని తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్. మండల ప్రధాన కార్యదర్శి బానోత్ రామారావు నాయక్, బానోత్ కృష్ణ స్వామి నాయక్, బానోత్ చందు నాయక్, సీతాబాయి, హుసేని బాయి, మమతా బాయి, బద్రిబాయి, గోరీ బాయి,చిలికి బాయి, అరుణ భాయి, కుమారి బాయి,బేబీ బాయి.భూపతి నాయక్.వంశీ నాయక్,మంజు నాయక్, కృష్ణా నాయక్, భూక్య నరసింహా నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై దృష్టి సారించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

## బీసీ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**
కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే బీసీ కుల గణన చేసి బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరపున 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోవడం సహసోపేతమైన నిర్ణయమని ఖమ్మం జిల్లా బిసి నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కల్పించకపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఖచ్చితంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం శుభపరిణామం అన్నారు.

## గోదావరిఖని భాస్కరరావు భవన్లో ఘనంగా జరిగిన జాకబ్ వర్ధంతి




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రజాకళాకారుడు అమరజీవి కామ్రేడ్ జాకబ్ నాలుగవ వర్ధంతి సందర్భంగా గురువారం గోదావరిఖని భాస్కరరావు భవన్లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో నాయకులు,కళాకారులు,కళాభిమానులు జాకబ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ జాకబ్ 45 సంవత్సరాల పాటు కవిగా,కళాకారుడిగా జన చైతన్యానికి పాటుపడినారని కొనియాడారు,సింగరేణి బిడ్డగా గని కార్మికుల సమస్యలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, కూలీలు,పేదప్రజల సమస్యలను కూడా జోడించి వందలాది కళా ప్రదర్శనలు ఇవ్వడంలో కీలక పాత్ర పోషించినాడని ఆయన జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ప్రజా కళాక్షేత్రంలో జాకబ్ లేనిలోటు తీర్చలేనిదన్నారు.జాకబ్ స్మారకంగా నిర్మాణమౌతున్న విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్ లు హాజరై ప్రసంగించారు, కళాకారులు దయా నర్సింగ్,జనగామ రాజనర్సు లు జాకబ్ ను స్మరిస్తూ గీతాలాపన చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు మార్కాపురి సూర్య,రేణికుంట్ల ప్రీతం,పడాల కనకరాజు, మాటేటి శంకర్,యం.డి. గౌస్,సుందర్ రాజ్,జగన్,అప్పాల పోశం,సత్యనారాయణ, జైపాల్ రెడ్డి,చంద్రపాల్, తొడుపునూరి రమేష్ కుమార్, తదితరులు పాల్గొని జాకబ్ కు నివాళులర్పించారు.

# మిర్చికి మద్దతు ధర, ప్రభుత్వ కొనుగోలు కోసం ఉద్యమం ..

**జిల్లాలో వంద గ్రామాల్లో మిర్చి రైతుల సభలు..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6( అక్షరంన్యూస్)**

వైరా:- మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తం గా నాఫేడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లాలో వంద గ్రామాల్లో సభలు, సదస్సులు నిర్వహించి రైతుల అభిప్రాయం మేరకు, ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక తయారు చేస్తామని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం వైరా పట్టణ కమిటీ సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు.మద్దతు ధర క్వింటాలుకు ఇరవై ఐదు వేల రూపాయలు నిర్ణయం చేసి ప్రభుత్వ కొనుగోలు చేయాలి అని అన్నారు,. తెలంగాణ రాష్ట్రం లో మిర్చి సాగు చేస్తున్న రైతులకు తామర పురుగు తెగుళ్లు తీవ్ర నష్టం చేస్తుంటే మరొకవైపున సగానికి పైగా తగ్గిన మిర్చి ధర రైతులను ఆర్థికంగా కుంగ తీస్తుంది అన్నారు ,2023 జనవరి సీజన్లో 25 వేల రూపాయల ధర పలికిన మిర్చి 2024 జనవరిలో



19వేలకు 2025 జనవరిలో 12 13 వేల రూపాయలకు తగ్గిపోయి సగం ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని భారీ పెట్టుబడులతో వ్యవసాయం చేసిన మిర్చి రైతులకు అప్పుల భారం పెరిగి ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 4 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 2,34,000 ఎకరాలకు విస్తీర్ణం పడిపోయి అందులో30- 40 శాతం పంట తెగుళ్లతో దెబ్బతిన్న 60 -70శాతం పంట విస్తీర్ణం లో దిగుబడి వచ్చిన కనీస ధర లభించక రైతుల లక్షల రూపాయలు నష్టపోతున్నారు అని అన్నారు. రైతు భరోసా విడుదల అంటూ రైతులు సంబరపడిన నిమిషాలు వ్యవధిలో ఆశలు ఆవిరి అవుతున్నా పరిస్థితి నెలకొంది అని ఒక ఎకరం వెంట రెండవ ఎకరాకు భరోసా విడుదల లేదు అన్నారు. రుణమాఫీ పూర్తి చేయడం లేదని రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులు బ్యాంకు రుణాలు చెల్లించిన తిరిగి అప్పు ఇచ్చే పరిస్థితి లేదు, రుణమాఫీ రాదు ఆ రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది అన్నారు, జిల్లా లో ధాన్యం బోనస్ విడుదల కాకపోవడం తో రైతులు బ్యాంకు లో చూట్టూ తిరుగుతున్నారు అని వెంటనే రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం బోనస్ విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ రైతులకు పేదలకు కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్ అనుకూల వైఖరి తో ఉందని వ్యవసాయ రంగం సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు తగ్గించి కోత పెట్టి అన్యాయం చేస్తున్నారు అని అన్నారు, కేంద్ర బడ్జెట్ కి ప్రత్యామ్నాయ విధానాలు,సవరణలు సూచిస్తూ సదస్సులు, గ్రూపు సమావేశాలు నిర్వహించాలి అని ఫిబ్రవరి 10 ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత, పారుపల్లి శ్రీనాథ్,సంక్రాంతి పురుషోత్తం, ఎస్ డి పాషా, హరి వెంకటేశ్వరరావు,వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ ,పాసంగులపాటి చలపతిరావు, రాచ్చబంట్టి బద్రీన్న, శీలం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుడే మొదలైన భానుడి భగ భగలు.

## ముందే వచ్చిన ఎండాకాలం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -06(అక్షరం న్యూస్ )**

సాధారణంగా వేసవి కాలం ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభమై మే చివరి వరకు ఉంటుందివాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా మార్చి మొదట్లోనే ఎండలు మండిపోతున్నాయి. అయితే, ఈ ఏడాది ఒక నెల ముందుగానే అంటే.. ఫిబ్రవరి మొదటి వారం నుంచే భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు . మరో షాకింగ్ వార్త ఏమింటంటే.. సాధారణంగా ఏప్రిల్ మధ్యలో నమోదయ్యే ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారంలోనే నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.

ఉక్కపోత...గత రెండు రోజులుగా ఉక్కపోత ప్రారంభమైంది. దీంతో భానుడి ప్రతాపం నుంచి తప్పించుకోవడం కోసం ప్రజలు ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మధ్య తరగతి వారు కూలర్లు.. ఉన్నోళ్లు ఏసీ షాపులకు క్యూ కడుతున్నారు. మరోవైపు ఇప్పుడే ఇలా ఉంటే.. మార్చి, ఏప్రిల్, మేలో ఎండలు ఎలా ఉంటాయోనని జనం జంకుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి ఫిబ్రవరిలో మెల్లగా చలి తగ్గుతూ వచ్చి వేడి పెరుగుతుంది... శివరాత్రికి తర్వాత అంటే మార్చ్ లో వేసవి ప్రారంభం అవుతుంది. కానీ ఇప్పుడే వేసవి వాతావరణం కనిపిస్తోంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు మరింత పెరుగుతున్నారు. ఫిబ్రవరిలోనే పగటిపూట సూర్యుడు భగభగమంటున్నాడు... దీంతో ప్రజలు భయట తిరిగేందుకు భయపడుతున్నారునాలుగైదు రోజులుగా జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో 35 నుంచి 36 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అంతకు మించి నాలుగైదు డిగ్రీలు అధికంగా ఉందన్న స్థాయిలో ఎండ తీవ్రత కనిపిస్తోంది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా అంతటా వేడి వాతావరణమే కనిపిస్తోంది దీర్ఘా కాలిక వ్యాధులు ఉన్నవారు చిన్న పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలి అని వైద్యులు సూచిస్తున్నారు

## రాష్ట్రంలో కులగణన చేసిన తీరు సరియైనది కాదు

## బీసీ,ఎస్సీ,ఎస్టీ ల జనాభా తగ్గినట్లు చూపుతూ ఓసిల జనాభా పెరుగుదల ఎలా సాధ్యపడిందిదరాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి

## బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్**

మన దేశంలో జనాభా లెక్కలను ప్రతి పది సంవత్సరాలకి ఒకసారి చేస్తారని జనాభా ప్రాతిపదికన లెక్కించిన ప్రతీ సారి జనాభా శాతం పెరుగుతుంటుంది కాని మన తెలంగాణలో కులగణన చేసినప్పుడు బీసీ ఎస్సీ ఎస్టీ ల జనాభా తగ్గి కేవలం ఓసి ల జనాభా మాత్రం పెరిగే విధంగా కులగణన చేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష అన్నారు ఈ విధమైన కులగణన సరియైనదా కాదా అనే అనుమాలున్నాయని తెలిపారు ఇది సరియైనది కానప్పుడు ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది ఈ ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరం ఉందని తెలిపారు అదేవిధంగా బీసీలు ఎందరున్నా ఎలక్షన్ మానిఫెస్టో లో కేవలం 42% మాత్రమే రిజర్వేషన్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారని మరీ 56.3% జనాభా కి 42% ఇవ్వడం సరికాదని మేం ఎంతో మాకంత రావాలిసిందేనని మండిపడ్డారు అదేవిధంగా ఓబీసీ లకి విద్య, ఉద్యోగాలు ఉపాధి అవకాశాల్లో మా జనాభా అనుగుణంగా రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు మరీ దాని గురుంచి మాట్లాడిందే లేదని అన్నారు ఈ అసెంబ్లీ సమావేశాల్లో చేసిన డేటాను చెప్పడేమా కార్యాచరణ చేయడానికి తావు ఉందా లేదా అని దాసరి ఉష ప్రశ్నించారు

# సమాచార హక్కు సాదన కమిటీ

## తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కండే సాగర్ ఏకగ్రీవంగా ఎన్నిక

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కండే సాగర్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సాగర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం



గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పెద్దపల్లి గా తీర్చిదిద్దుదాం మున్సిపల్ కమిషనర్

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ వర్తక వ్యాపార సంఘాల వారితో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్యాన్సర్ రూపంలో ఎంతో మంది ప్రాణాలను బలిగొంటున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మహమ్మరిని పెద్దపల్లి పట్టణంలో పూర్తిగా నిషేధించడం జరుగుతుంది అని దీనికి ప్రజలు మరియు పట్టణ వర్తక వ్యాపార సంఘాల వారు సహకరించాలని అన్నారు అలాగే ఇంట్లో నుండి నిత్యావసర సరుకులకు వచ్చే పట్టణ ప్రజలు వారి వెంట బట్ట సంచులు తీసుకురావాలని అన్నారు అలాగే దుకాణ యజమానులు ప్రతిఒక్కరు మీయొక్క దుకాణల ట్రేడ్ లైసెన్స్ పొంది ఉండాలని ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్నటువంటి వారు మరియు ఇప్పటి వరకు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వారు 15 రోజుల్లో తీసుకోగలరని అన్నారు మున్సిపల్ కార్యాలయంలో ట్రేడ్ లైసెన్స్ మేల కౌంటర్లు కూడ ఏర్పాటు చేయడం జరిగింది అని ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ హెల్ప్ లైన్ నంబర్ ?? 63031 27484 కు కాల్ చేయవచ్చని



అన్నారు ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్ సురేందర్ వార్డు ఆఫీసర్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దపల్లి అధ్యక్షులు కమల్ కిషోర్ జనరల్ సెక్రటరీ సయ్యద్ మస్రత్ కోశాధికారి జయప్రకాష్ కిరాణం అసోసియేషన్ సతీష్ దీపరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులను పట్టించుకోని పిల్లలపై చట్టపరమైన చర్యలు ఆస్తులు వాపస్

## కుమారులు పట్టించుకోవడం లేదని సీపీకి ఫిర్యాదు చేసిన తల్లితండ్రులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయానికి పోతారం గ్రామం, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లాకి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మా అను ఇద్దరు వచ్చి తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. అందులో పెద్దకొడుకు మల్లికార్జున్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనిపై కి 2 ఎకరాల పొలం, చిన్న కొడుకు రమేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతని పేరు పై 1 1/2 ఎకరాలు భూమిని తల్లితండ్రులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి పొలం కొనడానికి 10 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగింది అని ఇప్పుడు మేము అప్పు కట్టే పరిస్థితిలో లేము మరియు కుమారులు మా గురించి పట్టించుకోవడం లేదు. కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపి గారికి ఫిర్యాదు చేయగా వాళ్ళ సమస్య తెలుసుకొన్న సీపీ గారు, వారి కుమారులని పిలిపించి సమస్య తెలుసుకొని తొందరగా వారి సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినాడు.ఈ సందర్బంగా సీపీ గారు మాట్లాడుతూ... వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించింది అని వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో నిబంధనలు రూపొందించారు అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును అనుభవంతో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ..

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ మాతంగి ఓదెలు మాదిగ**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రాష్ట్రమాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును దేశంలోనే మొట్టమొదట అమలు చేయడానికి అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ముసాయిదా ఆమోదం తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వర్గీకరణ బిల్లు అమలు కోసం సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు రాజకీయ పార్టీల పెద్దలకు ప్రజాప్రతినిధులకు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదే నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ మాతంగి ఓదెలు మాదిగ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లోఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మాతంగి ఓదెలు మాదిగ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణ విషయంలో మొదటి నుండి బిజెపి మోసం చేస్తుందని 2014లో అప్పటి ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోడీ సాక్షిగా అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణను పార్లమెంట్లో చట్టం చేసి ఆమోదం తెలుపుతామని బిల్లు తెస్తామని మాదిగలకు మాట ఇచ్చి పదేళ్ల కాలం గడిచిన వర్గీకరణ అంశాన్ని చట్టసభల్లో ప్రవేశపెట్టకుండా 2013లో పంజాబ్ గవర్నమెంట్ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టులో వేసిన కేసు తీర్పు విషయంలో వచ్చిన తీర్పును మేము దగ్గరుండి పరిష్కరిస్తున్నామని చెప్తూ మాదిగలను మభ్యపెట్టి మోసం చేసింది అనేది ఈ సందర్భంగా స్పష్టం చేస్తూ మాదిగల విషయంలో ముమ్మాటికి బీజేపీ మోసం చేసిందని మాదిగ జాతి గమనించాలని మొదటి నుండి మాదిగ జాతికి అండగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని అందుకు అనుగుణంగానే ఈరోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో వర్గీకరణ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్దలు చొరవ తీసుకొని వర్గీకరణ బిల్లుకు ముందుకు పోతున్న సందర్భంలో శ్రీమతి సోనియా గాంధీ కి రాహుల్ గాంధీ కి అదేవిధంగా మొట్టమొదట వర్గీకరణను అమలు చేయబోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సారధి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన తెలియజేస్తున్నాం

...ఈ క్రమంలోనే మాదిగలు ఒక విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది మాదిగ జాతి అంటేనే కృతజ్ఞతా భావంతో



ఉంటదనే విషయాన్ని స్పష్టం చేస్తూ మన ఆకాంక్షను నెరవేర్చిన కాడ కాంగ్రెస్ పార్టీ ముందుండి ఈరోజు వర్గీకరణ అమలు చేయబోతుంది కనుక రానున్న రోజుల్లో మాదిగలంతా కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాల్సిన అవసరం కూడా ఉంటుందని అందుకు మాదిగజాతి సిద్ధంగా ఉండాలని తెలియజేస్తూ.....ఈ సందర్భంగా వర్గీకరణ విషయంలో కొందరు చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీ అంటేనే మాలల ఆధీనంలో ఉంటదని కాంగ్రెస్ పార్టీ కేంద్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నడిపిస్తున్న జాతీయ అధ్యక్షులు కూడా మాల వర్గానికి చెందినవారని తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అంటేనే మాలాలని మాదిగలను కాంగ్రెస్ పార్టీ వల్ల వర్గీకరణ జరగబోదు అని ఎన్నో మాటలు మాదిగలకు చెప్పి మభ్యపెట్టే ప్రక్రియలు జరిగినాయి ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన మాదిగల ఒత్తిడి పెంచే ప్రక్రియ జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా సమన్వయంతో వర్గీకరణ బిల్లును ముందుకు తీసుకు రావడం జరిగింది. ఇదే క్రమంలో మాలవర్గ పెద్దలకు కూడా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం ఇక మనకు వర్గీకరణ విషయంలో ఇంకా యుద్ధ వాతావరణం సంఘర్షణ అవసరం లేకుండా ప్రభుత్వం చేసే నిర్ణయాన్ని అందరం స్వాగతించి రానున్న రోజుల్లో మన ఉమ్మడి శత్రువైన పార్టీలను ఎండగట్టడానికి రాజ్యాధికారంలో మన వర్గాల వాటా తెలుసుకోవడానికి ఏకమై ముందుకు పోవాల్సిన అవసరం ఉంది కనుక వర్గీకరణ విషయంలో సానుకూలంగా ఉండాలని దీనిపైన వ్యతిరేక భావజాలంతో ఇంకా మాలలు ముందుకు పోవాల్సిన అవసరం లేదని మాల పెద్దలు కూడా దానికి బాధ్యత తీసుకొని ఈ చట్టానికి అనుకూలంగా మాలలు కూడా స్వాగతించాలని మాలలకు విజ్ఞప్తి చేస్తున్నాం.....

ఇక మాదిగల విషయానికొస్తే వర్గీకరణ అంశంలో మనం పూర్తిస్థాయి విజయం సాధించకపోయినా సుప్రీంకోర్టు ద్వారా వచ్చిన హక్కు జాతికి ఎంతో కొంత ప్రయోజనం చేకూరుతుంది కనుక ఇంకా రాజకీయ రంగంలో మన వాటా తేలాల్సి ఉంది అదే విధంగా ఉన్నత విద్యా ఉద్యోగ రంగంలో కూడా వాటా తేలాల్సి ఉంది అది చట్టసభల్లోనే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంది గనుక రానున్న రోజుల్లో ఉన్నత విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో వాటా తేలాలంటే వర్గీకరణ పార్లమెంట్లో చట్టం కావాల్సిన అవసరం ఉంది అందుకు మాదిగలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉంది.

కనుక రానున్న రోజుల్లో జరిగే రాజకీయ పోరాటంలో మాదిగలు రాజకీయ చైతన్యంతో ముందుకు పోవాల్సిన అవసరం ఉంది కనుక ఆ చైతన్యం చేయడానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ గారి నేతృత్వంలో ప్రత్యేక కార్యచరణ చేసుకొని ఇరు తెలుగు రాష్ట్రాల్లో మాదిగలను రాజకీయ చైతన్యం చేసి మాదిగల తో పాటుగా దళిత వర్గాలు అన్నిటిని కూడా ఏకం చేసుకుని సమిష్టి పోరాటాలు నిర్వహించడానికి ప్రత్యేక కార్యచరణ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చల రజనీకాంత్ మాదిగ. ఏకు రాజు ఈ రా అక్షయ్ ఎనగందులో రాజేష్ మాదిగ రేణిగుంట్ల జనార్ధన్నాగ శివనాగార్జునజి సురేష్ వినోద్ రాజేష్ సురేష్ శ్రీకాంత్శ్రీనివాస్అజయ్ శనిగరం సదానందం ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పై ఎన్టిపిసి పోలీసులకు ఫిర్యాదు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రెడ్డి సామాజిక వర్గం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై గురువారం ఎన్ టి పి సి పోలీస్ స్టేషన్ లో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.ప్రవీణ్ కుమార్ గారికి ఎన్టిపిసి రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘంఅధ్యక్షులు మొగుసాల రమణారెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న బాధ్యతాయుతమైన రాజ్యాంగ పదవిలో ఉండి గ్రామాలల్లో, పట్టణాలలో మరియు సమాజంలో కుల, మత బేదాలు లేకుండా అందరితో కలిసి మెలిసి జీవనం సాగిస్తున్న రెడ్డి సామాజిక వర్గం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మా మనసుల్ని తీవ్రంగా కలచివేసింది, మానసికంగా కృంగదీసింది మరియు ఇటువంటి పోకడల వలన శాంతియుతంగా ఉన్న సమాజంలో విఘాతం కలిగేల చేస్తున్నాడు. ఇటువంటి వాళ్ళను ఉపేక్షించి వదిలేస్తే ఇతరులు అవకాశంగా తీసుకునే అవకాశం ఉన్నది. కావున తీన్మార్ మల్లన్నపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోగలరని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ముదిగంటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరండ్ల జనార్దన్ రెడ్డి, జన్నంపల్లి కృష్ణారెడ్డి, గుడిపాటి తిరుపతి రెడ్డి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి (%రూదీజ% రెడ్డి), డాక్టర్ కె రాఘవ రెడ్డి, కూర మహేశ్వర్ రెడ్డి, దొండపాటి మహేందర్ రెడ్డి, గాదె తిరుపతి రెడ్డి, మందాటి మహేందర్ రెడ్డి, గట్ల రాంరెడ్డి, కొప్పురపు రమణా రెడ్డి, సుంకరి కొండాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను

## ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)**

కీలకమైన రెండు వేర్వేరు హత్య కేసులోని నిందుతులు చేసిన నేరం నుండి తప్పించుకోకుండా ప్రాసిక్యూషన్ తరపున వాదించి నిందుతులకు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏ.శంకర్ (జిల్లా కోర్టు) బి.కృష్ణమోహన్ (ఎస్సీ ఎస్టీ కోర్టు) ముదిగొండ, తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు అదనారయణ, భద్రాజీ, హెూంగార్డు యూసుఫ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు. బార్య హత్య కేసులో ముదిగొండ మండలం బాకాపురం తండాకు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ తేజావత్ ఉపేందర్ నాయక్, అతడి తల్లి పద్మకు జీవిత ఖైదు విధిస్తూ ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. రాజగోపాల్ బుధవారం తీర్పు వెల్లడించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాలో భూమి గొడవలు, పాత కక్షల నేపథ్యంలో మద్యంలో విషం కలిపి ముగ్గురిని హత్యచేసిన కేసులో తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాకు చెందిన బోడ చిన్నాకు జీవితఖైదు విధిస్తూ ఖమ్మం మూడో అదనపు సెషన్స్ కోర్టు జడ్జి డి.రాంప్రసాదరావు మంగళవారం తీర్పు చెప్పారు. ఈ నేపథ్యంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో కేసుల నుండి నిందుతులు తప్పించుకోకుండా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అకాంక్ష్యంచారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్వక్ సాయి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ముదిగొండ సిఐ మురళీ, కూసుమంచి సిఐ సంజీవ్, ఎస్సై జగదీశ్ పాల్గొన్నారు.

## గోలి వాడ పార్వతి పంప్ హౌస్ లో ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికునికి రూ.13 లక్షల నష్టపరిహారం

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



ఈనెల 5 న గోలి వాడలోని పార్వతీ పంప్ హౌస్లో బోర్వెల్ లో ఇరుక్కున్న పంపును వెలికితీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కొక్కెం తగిలి గుండబోయిన సంపత్ అనే కార్మికుడు . చనిపోగా, సంపత్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోస్టుమార్టం జరిగేది లేదని గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దావఖానాలో కుటుంబ సభ్యులు, వారి మిత్రులు, కాంగ్రెస్, సిఐటియు నాయకులు అర్ధరాత్రి వరకు ఆందోళన చేయడం జరిగింది. చివరికి, పంప్ హౌస్ను నిర్వహణ చేపడుతున్న కాంట్రాక్టర్ మేఘ ఇంజనీరింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్ యాజమాన్యం పోలీసుల సమక్షంలో చర్చలు జరిపింది. సుదీర్ఘ చర్చల అనంతరం చనిపోయిన సంపత్ కుటుంబానికి 13 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా గా 2025 ఫిబ్రవరి 20 తారీకు లోపల చెల్లిస్తామని, దహన ఖర్చులకు ఒక లక్ష రూపాయలు ఇస్తామని మరియు అతని భార్యకు తగిన ఉద్యోగం కల్పించడానికి యాజమాన్యం అంగీకరించడంతో ఒప్పందం కుదిరింది. ఎంఈఐఎల్ యాజమాన్యవారు దహన ఖర్చులకోసం వెంటనే లక్ష రూపాయలు సంపత్ భార్య గుండబోయిన స్వప్న గారికి చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చనిపోయిన సంపత్ కుటుంబానికి మానవతా దృక్పథంతో ఆదుకోవడానికి జరిగిన శాంతియుత ఆందోళనకు సహకరించిన పోలీసులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేష్, పూదరి సత్తయ్య గౌడ్, సిఐటియు నాయకులు ఎన్ బిక్షపతి, ఎం రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, ఎం ఈ ఐ ఎల్ యాజమాన్య ప్రతినిధులుగా ఎజిఎం బి మురళీకృష్ణా రెడ్డి, సైట్ ఇన్చార్జి రమేష్, సంపత్ స్వగ్రామం దామెర కాంగ్రెస్ నాయకులు కదారి రాజేందర్ మరియు ఠాకూర్ రామ్ సింగ్ గారలతోపాటు పంప్ హౌస్ లో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, స్వగ్రామం నుండి వచ్చిన బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఫోర్జ్డ్ వీల్ ప్లాంటు-విశాఖ భూముల విక్రయంపై రూ.4000 కోట్లు!

కోల్కతా: ఫోర్జ్డ్ వీల్ ప్లాంటుతో పాటు విశాఖపట్నంలో భూముల విక్రయం ద్వారా రూ.3,000-4,000 కోట్లు సమీకరించగలమని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్ఈ) రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్-విశాఖ ఉక్కు ప్లాంటు) సీఎండీ అతుల్ భట్ అంచనా వేశారు. సామర్థ్య పెంపునకు తీసుకుంటున్న చర్యలతో ఉత్పత్తి మరింత పెరుగుతుందని, ఇందువల్ల నష్టాల నుంచి బయటపడతామని వెల్లడించారు. ఆర్ఐఎన్ఎల్ నగదీకరణ ప్రక్రియను పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపమ్) నిర్వహించనుంది. 'రైల్వే వీల్ ప్లాంటు, విశాఖపట్నంలో సంస్థకున్న భూముల విక్రయంతో సుమారు రూ.3,000-4,000 కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నాం. దీంతో రుణ భారం తగ్గించుకోవడంతో పాటు వర్కింగ్ క్యాపిటల్ పెంచుకుంటామ'ని స్టీల్ అండ్ మెటలర్జీ స్టీల్ కాంక్లేవ్ అండ్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న భట్ తెలిపారు. వీల్ ప్లాంటులో ఆర్ఐఎన్ఎల్ రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టింది. ఈ ఫోర్జ్డ్ వీల్ ప్లాంటు ఉత్తర్ప్రదేశ్లోని రాయ్బరేలీలో ఉంది. ఇక్కడ ఏడాదికి లక్ష ఫోర్జ్డ్ రైలు చక్రాలు తయారు చేసే సామర్థ్యం ఉంది. 2 లక్షల వీల్స్ ఉత్పత్తి సామర్థ్యానికి విస్తరించే అవకాశం కూడా ఉంది. భారతీయ రైల్వేలకు వీటిని సరఫరా చేస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో నగదీకరణ ప్రక్రియ పూర్తయితే ఆర్ఐఎన్ఎల్ ఉత్పత్తి, నిర్వహణ సామర్థ్యం పెరిగి లాభాల్లోకి వచ్చే అవకాశం ఉందని అతుల్ భట్ వివరించారు. 2022-23లో ఆర్ఐఎన్ఎల్ రూ.3,000 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. సంస్థ వ్యవస్థాపక సామర్థ్యం 7.3 మిలియన్ టన్నులు కాగా, ప్రస్తుతం 5.5 మి.టన్నుల ఉత్పత్తి మాత్రమే జరుగుతోంది. అంతర్జాతీయ మాంద్యం, ఉక్కుపై ఎగుమతి సుంకం, క్యాప్టివ్ ముడి పదార్థాల కొరత వంటివి ప్రభావం చూపాయని భట్ తెలిపారు. ఓపెన్ మార్కెట్ నుంచి ముడి ఇనుప ఖనిజం టన్నుకు రూ.6,000తో కొనుగోలు చేయడంతో పాటు రూ.23,000 కోట్ల అప్పులు ఉండటం, సంస్థ నష్టాలకు కారణమని వివరించారు.

# మళ్లీ మైనస్‌లోనే టోకు ద్రవ్యోల్బణం

దిల్లీ: టోకు ధరలు వరుసగా ఏడో నెలా ప్రతిద్రవ్యోల్బణ స్థితిలోనే కొనసాగాయి. అక్టోబరులో టోకు ధరల ద్రవ్యోల్బణ సూచీ (డబ్ల్యూపీఐ) -0.52 శాతంగా నమోదైంది. ఆహార పదార్థాల ధరలు దిగిరావడం ఇందుకు కారణమైంది. ఏప్రిల్ నుంచి డబ్ల్యూపీఐ మైనస్‌లోనే నమోదవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. సెప్టెంబరులో ఇది -0.26 శాతంగా ఉండగా.. కిందటేడాది అక్టోబరులో 8.67 శాతంగా నమోదైంది. 'గతేడాది అక్టోబరుతో పోలిస్తే రసాయనాలు, రసాయన ఉత్పత్తులు, విద్యుత్, జౌళి, ప్రాథమిక లోహాలు, ఆహార ఉత్పత్తులు, కాగితం, కాగితపు ఉత్పత్తులు తదితరాల ధరలు తగ్గడం వల్లే అక్టోబరులోనూ ప్రతిద్రవ్యోల్బణ స్థితి కొనసాగింద'ని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. అక్టోబరులో ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 2.53 శాతానికి తగ్గింది. అంతకుముందు నెలలో ఇది 3.35 శాతంగా ఉంది. కూరగాయలు, బంగాళా దుంపల ద్రవ్యోల్బణం -29.27 శాతం నుంచి -21.04 శాతానికి దిగివచ్చింది. ఉల్లిపాయల ద్రవ్యోల్బణం రేటు 62.60 శాతానికి ఎగబాకడం గమనార్హం. పప్పు ధాన్యాలు, బియ్యం ధరల్లో అధిక ద్రవ్యోల్బణ స్థితి కొనసాగింది. అక్టోబరులో ఈ రెండు ఉత్పత్తుల ద్రవ్యోల్బణం వరుసగా 19.43, 9.39 శాతంగా నమోదయ్యాయి. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం రేటు -3.35 శాతం నుంచి -2.47 శాతానికి చేరగా.. తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం రేటు -1.13 శాతంగా నమోదైంది. సెప్టెంబరులో ఇది -1.34 శాతంగా ఉంది.



# ఇ-కామర్స్- టెలికాం ఉద్యోగాలపై యువత ఆసక్తి



దిల్లీ: ఇ-కామర్స్, టెలికమ్యూనికేషన్స్, బ్యాంకింగ్- ఆర్థిక సేవలు (బీఎఫ్ఎస్ఐ), ఐటీ రంగాల్లో ఉద్యోగాలకు తాజా ఉత్తీర్ణుల (ఫ్రెషర్లు) అధికంగా ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఓ సర్వేలో తేలింది. ఉద్యోగ జీవితపరంగా వృద్ధి అవకాశాలు అధికంగా ఉండటం, మంచి పనివాతావరణం, ఉద్యోగం- జీవితం మధ్య సమతుల్యత పాటించేందుకు వారు ఈ ఉద్యోగాల వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడించింది. ఉద్యోగాలు, వృత్తినిపుణుల నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ అప్నా.కామ్ ఈ సర్వేను నిర్వహించింది. దీని ప్రకారం.. ఇ-కామర్స్ రంగాల్లోని ఉద్యోగాల కోసం దరఖాస్తులు 22 శాతం పెరిగాయి. బీఎఫ్ఎస్ఐ రంగంలో 18 శాతం పెరగ్గా, టెలికమ్యూనికేషన్, ఐటీ రంగాల్లో వరుసగా 13 శాతం, 5 శాతం మేర వృద్ధి ఉంది. మొత్తం 10,000 మంది నుంచి వివరాలు సేకరించి, రూపొందించిన ఈ సర్వే ప్రకారం.. సూరత్, జయపుర, గ్వాలియర్, భోపాల్, ఇండోర్, లఖ్‌నవూ, కాన్పూర్ లాంటి ద్వితీయ (టైర్-2), తృతీయ (టైర్-3) శ్రేణి నగరాల్లో ప్రతి 10 మందిలో ఆరుగురు ఇ-కామర్స్, బీఎఫ్ఎస్ఐ రంగాలపై అత్యంత ఆసక్తితో ఉన్నట్లు సర్వేలో తెలిపింది. ఉద్యోగ స్థిరత్వంపై భరోసా ఇచ్చే కంపెనీలకు ప్రాధాన్యమిస్తున్నట్లు 34 శాతం మంది వెల్లడించారు. మంచి పేరున్న (బ్రాండు) కంపెనీల వైపు 22 శాతం మంది మొగ్గు చూపుతున్నట్లు తేలింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ జియో లాంటి బహుళజాతి కంపెనీల ఉద్యోగాల కోసం ప్రతి 10 మందిలో 8 మంది అడుగుతున్నారు. ఉద్యోగ భద్రత, బ్రాండు, నేర్చుకునే అవకాశాలు ఉండటం ఇందుకు ప్రధాన కారణాలు. మంచి పనివాతావరణం, ఉద్యోగం- జీవితానికి మధ్య సమతుల్యత ఉండే పని ప్రదేశాలకు ప్రాధాన్యమిస్తామని 38 శాతం మంది తెలిపారు. వృత్తిపరంగా పురోగతికే కాకుండా.. ఆరోగ్యమూ ముఖ్యమేననే అభిప్రాయాన్ని వీళ్లు వ్యక్తం చేశారు.

## గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఫిబ్రవరి 12 న జాబ్ మేళా



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో నేరుగా ఉపాధి కోసం మెడ్ ప్లస్, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు గిరిజన నిరుద్యోగ యువతకు ఐటిసి ప్రథమం సంస్థ ద్వారా బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ లను రెండు నెలల ఉచిత భోజన వసతి తో పాటు శిక్షణ ఇప్పించి/స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్హతలు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ, డిప్లొమా, పీజీ మరియు బీటెక్ చదివి ఉండవలెనని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకి హాజరు కాగలరని, పూర్తి సమాచారం కొరకు 81 79 92 55 86, 6 3 0 2 6 0 8 9 0 5 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వం మాదిగలకు రిజర్వేషన్ల కల్పనకు చొరవ చూపాలి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 06 / అక్షరం న్యూస్ :

ఎమ్మార్పీఎస్ లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మార్పీఎస్ ఖానాపూర్ అధ్యక్షులు పెద్దపల్లి శంకర్ అన్నారు. ఎమ్మార్పీఎస్ పెద్దపులి శంకర్ ఆధ్వర్యంలో ఖానాపూర్లో ఎమ్మార్పీఎస్ డప్పుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, గండిపేట మండల ఇన్చార్జి పుట్టి గారి గణేష్ మాదిగ హాజరయ్యారు. గణేష్ తో కలిసి పెద్దపులి శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల అమలులో తాత్సారం వహించడం తగదన్నారు. ఎలాగైనా రిజర్వేషన్లను తక్కువగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లుగా గోచరిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇదే తీరుతో వ్యవహరిస్తే మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎల్ దేవదాస్, ఆర్.దేవదాస్, సి.గోపాల్, హెచ్.భిక్షపతి, టి.గండయ్య, డి.రవీందర్, వై.ప్రకాష్, సి.యాదయ్య, ఆర్.నర్సింగ్‌రావు, ఎల్.ఆనంద్, హెచ్ సుమన్, కే.కృష్ణ, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో ఆత్మీయ సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షిండే



మద్నూర్ /ఫిబ్రవరి 06 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మద్నూర్ మండలంలోని పలు గ్రామాలలో ఆత్మీయ సభ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పర్యటించడం తో గ్రామస్థులు ఇంటి నుండి బయటకు వచ్చి కలిసి వెళ్లడం జరిగింది. ఆత్మీయ సభలలో మాజీ ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసం చేసిన విషయాన్నీ తెలిపారు. ఎన్నికలప్పుడు లేనిపోని వాగ్దానాలు చేసి ప్రజలకు మభ్య పెట్టి ఇచ్చిన మాటలను అమలు పర్చకపోవడం వీరి పాలనకు నిదర్శనం అనీ తెలిపారు. నిరోద్యోగులకు నిరోద్యోగ భృతి రాకపోయా, మహిళలకు 25 వందల రూపాయలు ఇయ్యక పాయ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కు ఒక తులం బంగారం అందించక పోవడం గమనార్హం. బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల అభివృద్ధి కొరకు గ్రామల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, రైతన్నలకు రైతు బంధు, రైతు భీమా, పంటల కొనుగోలు కేంద్రాలు, జుక్కల్ నియోజక వర్గంలో ఉన్నత విద్య కోసం మద్నూర్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బిచ్కుంద కేంద్రంలో ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల మంజూరు చేసి నియోజక వర్గం విద్యార్థులకు బి ఆర్ ఎస్ ప్రభుత్వం సౌకర్యాలు కల్పించిన విషయాన్నీ తెలిపారు. కావున గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలో మండల స్థాయిలలో నిలదీయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతేయ్ నిరసనలు తెలుపడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా ఇప్పటి వరకు గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించక గ్రామాలు కుంటి పడే విధంగా చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలుపొందటం జరుగుతుందని తెలిపారు. ఆత్మీయ సభలో మాజీ ఎమ్మెల్యే షిండే నియోజక వర్గం ప్రజలకు అండగా మద్దతుగా, వారి యొక్క సమస్యలలో పాల్గొని మద్దతు పలుకడం జరుగుతుందని తెలిపారు. ఆత్మీయ సభ కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, యుత్ మండల అధ్యక్షుడు సచిన్ పటేల్, మారొతి,మద్నూర్ మాజీ సర్పంచ్ దరస్వర్ సురేష్, సొసైటీ మాజీ చైర్మన్ పాకల్ వార్ విజయ్ కుమార్, మైనారిటీ నాయకులు గఫ్ఫార్ పటేల్, సుల్తాన్, కంచిన్ వార్ హన్మాండ్లు, కంచిన్ వార్ రవి, సుధీర్ వాగ్మారె, ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు, ఆత్మీయులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మహాస్తూపం భారతదేశ బౌద్ధ చరిత్రలో ఒక చిరస్మరణీయ ప్రదేశం...

- **శ్రీలంక బౌద్ధ పర్యాటకుల సందర్శనతో**
- **ఈ మహాస్తూపం అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందుతోంది..**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లిలోని మహాస్తూపం దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రాచీన బౌద్ధ స్తూపాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. గురువారం శ్రీలంకకు చెందిన 14 మంది పర్యాటకులు ఈ ప్రఖ్యాత స్తూపాన్ని సందర్శించారు. పర్యాటకులు స్తూపంలోని పురాతన నిర్మాణ శైలిని, అర్చన ప్రాచీన కళా వైభవాన్ని ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా బౌద్ధ మహాస్తూపం పర్యాటకులకు బుద్ధవనం కన్సల్టెంట్ డా. ఈమని శివనాగిరెడ్డి స్తూపం ప్రాముఖ్యతను వివరించారు. పురాతన విగ్రహాలు, శిల్పకళా నైపుణ్యాన్ని గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. నేలకొండపల్లి మహాస్తూపం భారతదేశ బౌద్ధ చరిత్రలో ఒక చిరస్మరణీయ ప్రదేశం. శ్రీలంక బౌద్ధ పర్యాటకుల సందర్శనతో ఈ మహాస్తూపం అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందుతోంది. ఈ పురాతన కట్టడాలు ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవానికి నిదర్శనం కావడంతో పాటు, బౌద్ధ ధర్మం శాంతి, సహనానికి ప్రతీకగా నిలుస్తాయి. ఇటువంటి పుణ్యక్షేత్రాలు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించడంతో పాటు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. స్థానిక అధికారులు మరింత శ్రద్ధ వహిస్తే ఈ స్థల ప్రాధాన్యత మరింతగా వెలుగులోకి వస్తుంది అని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేశారు.


## కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని అభివృద్ధి.. మంత్రి శ్రీధర్ బాబు





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 06 / అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టాక అభివృద్ధి దారిలో పడిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ లు అన్నారు. అభివృద్ధి పరంగా ఎలాంటి తారతమ్యాలు లేకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నామని వారు వ్యాఖ్యానించారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హిమాయత్ సాగర్ వద్ద ఫిల్టర్ బెడ్ ను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలసి మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ లు ప్రారంభించారు. రూ.20కోట్ల 80లక్షల తో నూతన మున్సిపల్ కార్యాలయని నిర్మించాము అన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరాన్ని విస్తరించేందుకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగా మెట్రో 1450 కిలోమీటర్లు విస్తరించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కృష్ణాజలాలను తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజా పాలన కోసం కృషి చేస్తుందన్నారు. అయితే ప్రభుత్వ సదుద్దేశాన్ని ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రయత్నాలు సాగవని హెచ్చరించారు. అంతేకాకుండా ఏడు టీఎంసీల నీటిని తీసుకువచ్చి జంట నగరాలకు నీళ్లు అందించడం జరిగిందన్నారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటిని రూ.6 కోట్లతో 30 లక్షల లీటర్ల నీటిని పారిశుద్ధ్య ప్లాంట్ ను ప్రారంభించామన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ఇల్లు లేని వారికి ఇల్లు ఇచ్చే ప్రక్రియ మొదలు పెట్టామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నరకం బియ్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. గోదావరి జలాలు తీసుకొచ్చి హిమాయత్ సాగర్ గండిపేట్ జలాశయంలో నింపుతామన్నారు. ఈ కార్యక్రమం లో బీజేఎంసీ కమిషనర్ శరత్చంద్ర, మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాలొగొన్నారు.

## తల్లాడ పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ పోలీసులు పై ఫిర్యాదు..



మాజీ ఎంపీటీసీ బానోతు మోహన్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రంగం బంజర గ్రామంలో కాపు సార తయారు చేస్తున్నారని సమాచారంతో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ బానోతు మోహన్ ఇంట్లో తనిఖీలు చేసిన ఎక్సైజ్ పోలీసులు ఇంట్లో నిల్వ ఉంచిన పురుగు మందు కలిపిన ధాన్యాన్ని ఎక్సైజ్ పోలీసులు ఇంటి ఆవరణలో పారబోయటంతో విషపు ఆహారం తిని 150 నాటు కోళ్లు మృతి చెందాయి.. మృతి చెందిన నాటు కోళ్లు విలువ 1లక్ష 50 వేల రూపాయల విలువ ఉంటుందని బాధితులు బానోత్ మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు.

తన ఇంట్లో ఎలాంటి కాపుసారా తయారీ లేకపోయినా ఎక్సైజ్ పోలీసులు ఇల్లంతా

సోదా చేసి విసాహారం కలిపిన ధాన్యాన్ని వెదజల్లారని ఆవేదన వ్యక్తం చేశారు. తను ఫామ్ లో పెంచుకున్న నాటు కోళ్లు

మొత్తం చనిపోయాయని దీనికి నష్టపరిహారం ఇప్పించాలని తల్లాడ పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ పోలీసులు పై ఫిర్యాదు చేశాడని తెలిపాడు...

## లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమానికి తరలి రావాలి

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 06 / అక్షరం న్యూస్ : ఎమ్మార్పీఎస్ కార్యాచరణలో భాగంగా లక్ష డప్పులు కార్యక్రమానికి డప్పులను కావేరి డెవలపర్స్ అండ్ మార్కెటింగ్ అధినేత గుంటి రాజు కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త రాజేంద్రనగర్ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు జోగి శేఖర్ మాదిగలు సమకూర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ తెలుపు మేరకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఐక్యంగా పోరాడి ప్రభుత్వంతో హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు అందరూ సమిధలుగా మారాలని పిలుపునిచ్చారు.



# శివరామకృష్ణ దేవాలయంలో విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవాలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 06 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ శివరామకృష్ణ దేవాలయంలో ఈనెల 15వ తేదీ నుంచి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు గురువారం నిర్వాహకులు శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. స్థానికంగా ఆలయంలో చేపట్టే విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలకు స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ నెల 15 నుంచి 17 వ తేదీ వరకు విగ్రహా ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు ఉంటాయని స్థానికులు పెద్ద సంఖ్యలో తల్లి రావాలని కోరారు.

# నార్సింగి పోలీస్ స్టేషన్లో శేఖర్ భాషాపై మరో కేసు

**ఫిర్యాదు చేసిన కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మ**

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 06 / అక్షరం న్యూస్ :



నార్సింగి పోలీస్ స్టేషన్లో సంచలనాత్మక కేసులు రోజు రోజుకు నమోదు అవుతున్నాయి. ఇటీవల నార్సింగి పోలీస్ స్టేషన్లో మస్తాన్ సాయి అనే వ్యక్తిపై లావణ్య ఫిర్యాదు చేసిన ఘటన మరువకముందే కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసులో బాధితురాలు శ్రేష్టి వర్మ శేఖర్ భాష పై ఫిర్యాదు చేసింది. శ్రేష్టి వర్మపై శేఖర్ భాష చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. జానీ మాస్టర్ పై కేసు పెట్టిన నేపథ్యంలో శేఖర్ భాష పలు సామాజిక మాధ్యమాల్లో అసత్య ఆరోపణలు చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు శేఖర్ భాష పై కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మ ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు బిఎంఎస్ 67, 79 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా శ్రేష్టి వర్మ గతంలో కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే..

## షేకపూర్ గ్రామంలో ఆత్మీయ సభ



మద్నూర్ /ఫిబ్రవరి 06 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )

మద్నూర్ మండలం షేకపూర్ గ్రామంలో ఆత్మీయ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. గ్రామస్థులతో మాజీ ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధి, అధికార పార్టీ ఎన్నికల హామీ పై ప్రజలతో కలిసి మాట్లాడటం జరిగింది. గ్రామస్థులు నిర్వహించిన సభలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు వచ్చిన వారికి శాలువా పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో స్థానిక మాజీ సర్పంచ్ యం. కె. పటేల్, యునుస్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ క్యాంపు నందు యోగా తరగతులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : పట్టణంలోని సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ క్యాంప్ లో యోగ గురువైనటువంటి జీ వినయ్ నేపథ్యంలో రెండు రోజులు యోగ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. మొదటి రోజు భాగంగా ప్రాణాయమం, ధాన్యం, సంకల్పన ప్రదర్శనలతో సుదీర్ఘ అభ్యాసన , భంగిమలు శ్వాస పద్ధతులు ప్రశాంతత వంటి ఆసనాలు అభ్యసచడం జరిగింది . ఈ అభ్యాసనంలో పాఠశాల విద్యార్థులు పట్టణ ప్రముఖులు 141 అధికారులు. ఫోర్స్ సిబ్బంది. వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. ప్రతిరోజు సూర్యోదయం కంటే ముందుగా నిద్రలేచి యోగ చేయడం వల్ల మానవుడికి ఎంతో ఆరోగ్య దయం అని యోగ గురువైనటువంటి వినయ్ తెలపడం జరిగింది. 141 సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ అధికారులు. మరిన్ని మంచి కార్యకలాపాలు ఇలాగే జరపాలని ఈరోజు యోగ ఆసనాలు వేయడం వల్ల ఎంతో ఉల్లాసంగా ఉందని విద్యార్థులు, పట్టణ ప్రముఖులు సి ఆర్ పి ఎఫ్ అధికారులు తెలపడం జరిగింది.

# కామ్రేడ్ ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
- **పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐలయ్య సంతాప సభ**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ కాసాని ఐలయ్య సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలు, కార్మికులు,ఉద్యోగులు రైతాంగం సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడే విధంగా బడ్జెట్ను రూపొందించారని ప్రజా ప్రయోజనాలను విస్మరించారని అన్నారు. ఈ బడ్జెట్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించే మార్గం చూపలేదని అన్నారు. ఇది ఎన్నికల బడ్జెట్ లా ఉన్నదని ఎన్నికలు జరగబోయే ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించి తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నిధులు కేటాయించకుండా మోసగించారని అన్నారు. తెలంగాణ నుండి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న నిధులు రాబట్ట లేకపోయారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంచుతూ కేంద్రం ఆమోదించిందని ఇది ఈ ప్రాంతానికి తీవ్ర నష్టమని అన్నారు. భద్రాచలం కు బిజెపి తీవ్ర ద్రోహం చేస్తుందని దుయ్యబట్టారు. రానున్న కాలంలో అమర జీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కే బ్రహ్మచారి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి,జీవనజ్యోతి, డి రాఘవయ్య, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, సిహెచ్ మాధవరావు, ఎస్ డి ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్




భద్రాద్రి కొత్తగూడెం/ పాల్వంచ/ ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఖమ్మం వారి సహకారంతో, భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో ఆటల పోటీలు నిర్వహించారు.మహిళలకు కబడ్డీ, షటిల్, రన్నింగ్, పురుషులకు వాలీబాల్, రన్నింగ్, షటిల్ నిర్వహించి విజేతలకు ప్రథమ,ద్వితీయ బహుమతులతో పాటు మెడల్స్, సర్టిఫికెట్ మరియు క్రీడా సామాగ్రిలు అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడల్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహిస్తూ క్రీడాకారులను గుర్తించాలని కోరారు. ఈ క్రీడా పోటీలను భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బానోత్ వెంకట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ఓలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంగిరెడ్డి యుగేందర్ రెడ్డి ,శ్రీ జె అబ్రహం , భద్రాద్రి యువ సేన ఫౌండర్ భూక్యా వెంకటేశ్వర రావ్ ,ఎ వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఏకెనామిక్స్ ప్రొఫెసర్ , పి శ్రీనివాస్ రావ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాల లను వంచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం....


**మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 6 /అక్షరం న్యూస్ : పట్టణంలోని ఏ ఎం సి కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ.మాలలు కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని ఓట్లు వేస్తే వంచించిందని,అదే ఓట్లు బిఆర్ఎస్ పార్టీ కి వేసి ఉంటే కెసిఆర్ వర్గీకరణ చేసేటోడు కాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకున్న మాలలకి మంచి పనిష్మెంట్ ఇచ్చింది అని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ఓట్లేసినందుకు మాలలను నమ్మక ద్రోహనికి పాల్పడ్డారని అన్నారు. గతంలో మాలలని మోసం చేయాలని చూసిన చంద్రబాబునాయుడు కి ఏ గతిపట్టిందో తెలంగాణ రాష్ట్రంలో భట్టి విక్రమార్కకు, రేవంత్ రెడ్డి కూడా అదే గతి పట్టి పదవిలో లేకుండా పోతారని, మాలల ఉసురు తగిలి కాల గర్భంలో కలిసి పోతారని అన్నారు. మాలల్ని కష్టపెట్టిన ఏ పార్టీ కూడా స్థిరంగా లేదని, మాలల జోలికి వచ్చిన పార్టీ లకు మా మాల ల ఓటు ద్వారా కసి తీసుకుంటామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చి పది సంవత్సరాలు తెలంగాణలో అధికారం లో లేకుండా పోయిందని, ఎస్ సి ల వర్గీకరణ చేసి అసలు నామరూపాలు లేకుండా పోతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో మాల మహానాడు నాయకులు జయరాజు, కనకరాజు, దశమ్ బాబు, శాంత్ రాజు, యేసు, శివ ,బర్ల రామకృష్ణ, శ్యామ్, నాని,జిమ్మి, సామెల్ రాజ్ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# తునికాకు టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు చేపట్టాలి

**సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : ఏజెన్సీలో తుని కాకు టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల రెండవ పంటైన తునికాకు సేకరణ ఈ ప్రాంత ఆదివాసీలకు ఆదాయాన్ని సమకూరుస్తుందని, పిల్లాపాపలతో అడవి బిడ్డలు తునికాకు సేకరించుకొని ఆదాయాన్ని వెనకేసుకుంటారని అన్నారు. అలాంటి తునకాకు సేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నేటికి కూడా టెండర్లు పిలవలేదని, ఇప్పటికైనా టెండర్లు పిలిచి అదును దాటకముందే ప్రూనింగ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత నాణ్య మైన తులికాకు లభ్యమవుతుందని, పనులు ఆలస్యం కావడం వలన నాణ్యత తగ్గుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణ పై దృష్టి సారించి టెండర్లు పిలిచి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రెడ్డి శివాజీ, సీతారామరాజు, వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ కార్మికుల కడుపు మాడుస్తున్న ప్రభుత్వం

- **సిఐటియు కన్వీనర్ ఎం.బి నర్సారెడ్డి.**
- **సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి కార్మికుల ధర్నా**
- **సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతి పత్రం**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 6/ అక్షరం న్యూస్ : ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా వాళ్ల కడుపులు మాడుస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారుల చర్యలను నిరసిస్తూ ఏరియా హాస్పిటల్ ముందు శానిటేషన్ ,పేషంట్ కేర్ ,సెక్యూరిటీ సిబ్బంది ముకుమ్మడిగా హాస్పటల్ గేటు ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా సకాలంలో ఇవ్వకపోవడం వలన వారి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారి అప్పులు కూడా దొరకక ఇంటిలో ఉన్న వస్తువులను తనకా పెట్టుకుని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఇంటి అద్దెకట్టలేక పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక నిత్యవసర వస్తువులు ఇచ్చే కిరాణాల్లో ఇవ్వకపోవడం వలన ఏమి చేయాలో పాలు పోని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. గత ప్రభుత్వం లో కూడా ఇదే విధానం కొనసాగినప్పటికీ ఈ ప్రభుత్వము వచ్చిన తర్వాత కూడా ఏమాత్రం మార్పు లేకపోవడం వలన వారి జీవితాల అ గమ్య గోచరంగా మారినాయని విమర్శించారు. కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు కరెక్ట్ గా ప్రతినెలా లక్షల లక్షలు జీతాలు పొందుతూ కార్మికుల సమస్యలు మాత్రం అసెంబ్లీలో చర్చించే తీరిక కూడా లేకపోవడ%శీ% చాలా దుర్మార్గమని విమర్శించారు. ఇది ప్రజా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ మేము బ్రహ్మాండంగా ఆసుపత్రులకు నిధులు కేటాయిస్తున్నామని డాంబిగాలు పలుకుతున్నది తప్ప ఆచరణలో శూన్యమని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కార్మికుల జీతభత్యాల విషయంలో కలగజేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు విడుదల చేయకపోతే ఈ నెల 15వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానికంగా ఉన్నటువంటి పిఓ జిల్లా కలెక్టర్ చొరవ చూపి వీరి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేసినారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సిబ్బంది ముదిగొండ రామకృష్ణ కు వినతి పత్రం అందించారు. కార్మికుల ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను అధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం శివాజీ సిఐటియు నాయకులు అజయ్ కుమార్ రాఘవయ్య మరియు హాస్పటల్ కార్మిక సంఘ నాయకులు రమ, రమణమ్మ, కృష్ణ, నరేంద్ర, రమేష్ ,వరలక్ష్మి ,అంజలి కుమారి ,బయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# చిత్రోదయం

## బలగం వేణు..ఎల్లమ్మకు సర్వం సిద్ధం



బలగం సినిమాతో దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగ్గి÷నైల్ గా యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి ఎండింగ్ లేదా మార్చ్ లో ముహూర్తం పూజ ఉండనుందట. ఏప్రిల్ లేదా మే నుండి షూటింగ్ మొదలు కానుంది. నితిన్ ను సరి కొత్తగా చూపించేందుకు కొత్త మెకోవర్ ట్రై చేస్తున్నాడు దర్శకుడు వేణు యెల్డండి. దాదాపు రెండేళ్లుగా ఈ కథ మీద కసరత్తులు చేస్తున్న వేణు ఈ సినిమాతో నితిన్‌కు ఎంత పెద్ద హిట్ఇఎఇస్తాడో చూడాలి.

## మాలీవుడ్‌లోనూ ఒత్తిడి షరా మామూలే

### మలయళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్



ఈ మధ్యకాలంలో స్టార్ హీరోలు టాలీవుడ్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు సంపాదించు కుంటున్నారు. ఇందులో మలయళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఒకరు. 'సలార్' మూవీలో ప్రభాస్‌తో సమానంగా నటించి తెలుగులో తిరుగులేని పాపులారిటి దక్కించుకున్నాడు. తాజాగా స్వీయ దర్శకత్వంలో 'లూసిఫర్2: ఎంపురాన్' మూవీలో నటిస్తున్నాడు పృథ్వీరాజ్. ఇందులో మోహన్‌లాల్ కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా కోసం ప్రమోషన్ భారీగానే చెస్తున్నారు మూవీ టీం. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గోన్న పృథ్వీరాజ్ సుకుమారన్ మలయాళ ఇండస్ట్రీలో ఒత్తిడి గురించి వైరల్ కామెంట్స్ చేశాడు.. చాలా వరకు మిగతా ఇండస్ట్రీలలో ఉన్నంతగా ఓతిడి మాలీవుడ్ లో ఉండదు అంటారు నిజమా? అని ప్రశ్నించడంతో పృథ్వీరాజ్ స్పందిస్తూ.. ' మిగతా ఇండస్ట్రీల లాగే మలయాళంలో కూడా సినిమాకి లాభాలు రావడానికి చాలా ఒత్తిడి ఉంటుంది. అంత ఒత్తిడిలో కూడా మాలీవుడ్ గొప్ప సినిమాలు అందిస్తోంది. కానీ మంచి కథలు కాకపోతే ఫ్లాప్ అవ్వడం కాయం అని ప్రేక్షకులు ఇప్పటికే ఎన్నోసార్లు నిరూపించారు. ఈ విషయంలో వాళ్లకు కృతజ్ఞతలు చెప్పాలి. ఎందుకంటే ఈ కారణంగా గత కొంత కాలంగా నటీనటులు ఎవరు? దర్శకుడు ఎవరు? అనే దానితో సంబంధం లేకుండా మంచి సినిమాలు భారీ కలెక్షన్లను సొంతం చేసుకుంటున్నాయి. మేము విజయం సాధించాం అనడానికి ఇదే నిదర్శనం. కథ బాగుంటే హీరో ఎవరనేదానితో సంబంధం లేకుండా మూవీ హిట్ అవుతాయి. అందుకే మంచి కథను ఎంచుకుంటే ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నాం. మన పనికి మనం కట్టుబడి ఉంటే తర్వాత ఫలితాన్ని ప్రేక్షకులే అందిస్తారు' అని పృథ్వీరాజ్ సుకుమారన్ తెలిపాడు.

## మొకాలి నొప్పి కారణంగా కోహ్లీ ఈ మ్యాచ్ ఆడటం లేదు

### టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ

మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తెలిపాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేస్తాం. డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం బాగుంది. జోరూట్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఈ వన్డే సిరీస్ కోసం ఆతృతగా ఉన్నాం. టీమ్ మోరల్ బాగుంది. ప్రతీ ఒక్కరు ఉత్సాహంగా ఉన్నారు. మా కోచ్ మెక్‌కల్లమ్ అందర్నీ అలా చూసుకున్నాడు. మేం టాప్ టీమ్‌తో వారికి అనుకూలంగా ఉన్న కండిషన్స్‌లో ఆడుతున్నాం. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు మాకు ఇది కఠినమైన సవాలే. మేం ముగ్గురు పేసర్లతో పాటు ఓ ఎక్స్‌ట్రా స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని జోస్ బట్లర్ పేర్కొన్నాడు.

# ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవం





### ఏటా పండుగలా నిర్వహించాలని ఛాంబర్ నిర్ణయం

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీని తెలుగు సినిమా దినోత్సవంగా సెలబ్రేట్ చేయాలని, అలాగే ఛాంబర్ తరపున ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిత్రాలు, నటీనటులకు అవార్డులు, పద్మ ఇంకా ఇతర అవార్డులు పొందిన వారందరినీ సన్మానించాలనేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6ను తెలుగు సినిమా పుట్టిన రోజుగా ఇకపై గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయనున్నట్లుగా తెలుపుతూ.. ఆ రోజున ప్రతి నటీనటుడి ఇంటిపైన, అలాగే రాష్ట్రంలోని థియేటర్లపైనా జెండా ఎగురవేయాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొంది. ఈ మేరకు తెలుగు సినిమా పుట్టినరోజుకు సంబంధించిన జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ సినీ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించినట్లు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. గురువారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రముఖులు పాల్గొని.. ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ ఏడాది సింపుల్‌గా ప్రారంభించి, ప్రతి ఏడాది ఘనంగా చేయదలిచాము. తెలుగు సినిమా పుట్టుకను రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా చేయాలన్నదే మా ప్రయత్నం. తెలుగు సినిమా చరిత్ర రాబోయే తరాలకు తెలియాలనే తెలుగు సినిమా దినోత్సవం జరపుతున్నాము. వచ్చే ఏడాది నుంచి గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేయటంతో పాటు.. ఆ ఏడాది ప్రతిభావంతులకు, పద్మ అవార్డ్ గ్రహీతలను సన్మానించే పరిశీలన చేస్తున్నాము. గద్దర్ అవార్డ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రొయాక్టివ్‌గా ఉంది. సినిమా ఇండస్ట్రీ గురించి, వ్యక్తుల గురించి తక్కువ చేసి మాట్లాడే వారిని ఎప్పటికప్పుడు ఛాంబర్ కట్టడి చేస్తూనే ఉంది. వివాదాస్పద కామెంట్స్ చేసే వారు తామెంటో కూడా చూసుకోవాలని సూచించారు. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు. తమిళ వాళ్లు మాది అని చెప్పుకునే 'కాళిదాసు' మన తెలుగు సినిమానే. హిందీ తొలి సినిమా 'ఆలం ఆరా', తెలుగు వారి 'భక్త ప్రహ్లాద', తమిళ వారి 'కాళిదాసు' ఇలా అన్నీ సినిమాల్లో ఎల్ వి ప్రసాద్ యాక్ట్ చేశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీకి రెండు కళ్లలా తెలుగు సినిమా పరిశ్రమలో చరిత్ర సృష్టించారు. సినిమా వారంతా గర్వపడే రోజు ఇదని పేర్కొన్నారు. ఫిబ్రవరి 6ను ప్రతి ఏడాది తెలుగు సినిమా దినోత్సవంగా గ్రాండ్‌గా జరపనున్నాం.



1973లో నన్ను అట్లూరి పూర్ణచంద్ర రావు పరిచయం చేశారు. వారు సినిమా రిప్రజంటేటివ్‌గా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా మారి ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఎందరో మహాను భావులు అందరికీ వందనాలు అని నటుడు మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాయిపల్లవి న్యాయం చేయగలదనే నమ్మకం

### అందుకే తండేల్‌లో ఆమెను ఎంపిక చేశా: అల్లు అరవింద్




నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ కు మంచి స్పందన లభిస్తోంది. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన 'బుజ్జి తల్లి, శివ శక్తి, హైలెస్సో హైలెస్సా' పాటలు మ్యూజిక్ చార్టులలో టాప్ ప్లేస్‌లో, అలాగే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలిచాయి. ఈ నేపథ్యంలో నిర్మాత అల్లు అరవింద్ హీరోయిన్ సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అల్లు అరవింద్ మాట్లాడుతూ..'ఈ చిత్రంలో సాయి పల్లవి ఎంపిక నా నిర్ణయమే. ఇది కమర్షియల్ నిర్ణయమని చెప్పాలి. ఈ పాత్ర కోసం నేను ముంబయి వెళ్లి ఎవరినీ తీసుకురాలేదు. ముంబయి నుంచి వచ్చిన వైట్ స్కిన్ అమ్మాయిలు ఈ పాత్రకు జీవం తీసుకు రాలేరనిపించింది. ఇది ఎన్నో భావోద్వేగాలతో కూడిన పాత్ర. ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతుంది. ఇలాంటి గొప్ప పాత్రను నిజాయతీగా చేయాలి. సాయిపల్లవి అయితే వందశాతం న్యాయం చేయగలదని నాకు అనిపించింది. ఆమె అసాధారణమైన నటి. అందుకే ఆమెను ఎంపిక చేశాం. మేము అనుకున్నట్లుగానే సాయిపల్లవి వందశాతం న్యాయం చేసింది' అన్నారు. ఇటీవల సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పాడు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబుతో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు' అని అన్నారు. కాగా, ఇప్పుడు ఆమె పూర్తిగా కోలుకొని తండేల్ ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు.

## అందరూ దయతో ఉండండి

### రష్మిక ఇంట్రెస్టింగ్ పోస్ట్

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. తన సినిమా విశేషాలు పంచుకునే ఆమె తాజాగా దయగా ఉండండి అంటూ పోస్ట్ పెట్టారు. 'ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతోంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా అలానే ఉండండి. ఒకరిపై ఒకరు దయతో ఉండండి' అని రాసుకొచ్చారు. తాను ధరించిన టీ షర్ట్ మీద కూడా దయ అనే రాసి ఉంది. దీంతో ఈ పోస్ట్‌పై నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా రష్మిక, విజయ్ దేవరకొండ జిమ్‌లో కలిసి కనిపించిన వీడియో వైరలైన విషయం తెలిసిందే. అయితే, జిమ్‌లో నుంచి బయటకు వచ్చిన విజయ్ కారులో కూర్చోగా.. రష్మిక కాలికి ఉన్న గాయం కారణంగా ఇబ్బందిపడుతూ కారు ఎక్కారు. ఈ వీడియోపై కొందరు విజయ్‌ను విమర్శిస్తున్నారు. రష్మికకు సాయం చేయొచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రష్మిక నటించిన ఛావా విడుదలకు సిద్ధమైంది. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో నటిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఇది రానుంది. అలాగే వీటితో పాటు 'థామ', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' చిత్రాలతోనూ రష్మిక బిజీగా ఉన్నారు.

# క్రీడోదయం



# టీమిండియా ఘన విజయం

- వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం
- తొలి వన్డేలో సమష్టిగా రాణించిన భారత్
- 248 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్
- ఇంగ్లండ్ వెన్నువిరిచిన జడేజా, పేసర్ హర్షిత్ రాణా
- 38.4 ఓవర్లలో భారత్ సునాయస విజయం
- 6 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకున్న టీమిండియా



ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. నాగ్‌పూర్ వేదికగా గురువారం జరిగిన తొలి వన్డేలో సమష్టిగా రాణించిన భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. బౌలింగ్‌లో హర్షిత్ రాణా, జడేజా సత్తా చాటగా.. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ రాణించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జోస్ బట్లర్(67 బంతుల్లో 4 ఫోర్లతో 52), జాకోబ్ బెతెల్(64 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/26), అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/53) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లకు 251 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. శుభ్‌మన్ గిల్(96 బంతుల్లో 14 ఫోర్లతో 87 ), అక్షర్ పటేల్(47 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52 ) శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో సకీబ్ మహ్మూద్(2/47), ఆదిల్ రషీద్(2/49) రెండేసి వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ పడగొట్టారు.సూపర్ ఫీల్డింగ్‌తో ఫిల్ సాల్ట్‌ను రనౌట్ చేసిన శ్రేయస్ అయ్యర్.. బ్యాటింగ్‌లో రెండు కీలక వికెట్లు కోల్పోయిన తర్వాత దూకుడుగా ఆడి మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పాడు. ఇంగ్లండ్ పేలవ ఫీల్డింగ్ కూడా భారత్‌కు కలిసొచ్చింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే ఆదివారం కటక్ వేదికగా జరగనుంది. స్వల్ప లక్ష్యచేధనకు దిగిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(15), రోహిత్ శర్మ(2) తీవ్రంగా నిరాశపరిచారు. ఆర్చర్ బౌలింగ్‌లో తీవ్రంగా తడబడ్డ యశస్వి జైస్వాల్.. కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే రోహిత్ శర్మ అనవసర షాట్‌తో వికెట్ పారేసుకున్నాడు. దాంతో భారత్ 19 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడాడు. గిల్ ఆచితూచి ఆడినా.. అయ్యర్ బౌండరీలతో చెలరేగాడు. దాంతో భారత్ పవర్ ప్లేలో 2 వికెట్ల నష్టానికి 71 పరుగులు చేసింది. అనంతరం అదే జోరు కొనసాగించిన అయ్యర్ 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. గిల్ కూడా బ్యాట్ ఝులిపించడంతో భారత్ 14 ఓవర్లలోనే 100 పరుగులు పూర్తి చేసుకుంది. క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని జాకోబ్ బెతెల్ విడదీసాడు. అయ్యర్‌ను ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 94 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అయ్యర్ ఔటైనా.. క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్‌తో కలిసి శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. ఈ క్రమంలో అతను 60 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన షాట్లతో ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 46 బంతుల్లో అతను కూడా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత్ విజయం లాంఛనమే అన్న పరిస్థితుల్లో అక్షర్ పటేల్‌ను ఆదిల్ రషీద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 108 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(2) తీవ్రంగా నిరాశపరిచాడు. ఆదిల్ రషీద్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. సెంచరీ చేయాలనే ఆలోచనతో దూకుడుగా ఆడిన శుభ్‌మన్ గిల్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. హార్దిక్ పాండ్యా(9నాటౌట్)తో కలిసి జడేజా(12 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

ముందుగా.. రవీంద్ర జడేజా(3/26), అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/53) మూడేసి వికెట్లు తీయడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ జోస్ బట్లర్(67 బంతుల్లో 4 ఫోర్లతో 52), జాకోబ్ బెతెల్(64 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా, రవీంద్ర జడేజాతో పాటు మహమ్మద్ షమీ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ సంచలన ఫీల్డింగ్‌తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించారు. దూకుడు మీదున్న ఓపెనర్లను తమ ఫీల్డింగ్‌తో పెవిలియన్ చేర్చారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు ఫిల్ సాల్ట్(26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43), బెన్ డకెట్(29 బంతుల్లో 6 ఫోర్లతో 32) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత బౌలర్లపై విరుచుకుపడిన ఈ జోడీ 6 ఓవరల్లోనే 50 పరుగులు చేసింది. ఎడాపెడా బౌండరీలు బాదుతూ వేగంగా పరుగులు చేసింది. క్రీజులో సెట్ అయిన తర్వాత అనవసరం తప్పిదంతో ఫిల్ సాల్ట్ వికెట్ పారేసుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో రనౌట్‌గా వెనుదిరిగాడు.

# తొలి మ్యాచ్ లోనే సారథిగా ..

**జింబాబ్వే టెస్ట్ క్రికెట్ చరిత్రలో నయా రికార్డు**

**జోనాథన్ కాంప్‌బెల్ టెస్టుల్లో అరంగేట్రం**

**అరంగేట్ర మ్యాచ్‌లోనే జాతీయ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక**



జింబాబ్వే-ఐర్లాండ్ మధ్య ఏకైక టెస్టు మ్యాచ్ సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ మ్యాచ్ ప్రారంభమైంది. అయితే ఈ మ్యాచ్‌లో ఓ సంచలనం నమోదైంది. ఈ మ్యాచ్ తో అరంగేట్రం చేసిన ఓ క్రికెటర్.. తన తొలి మ్యాచ్ లోనే సారథిగా వ్యవహరించడం విశేషం. ఈ మ్యాచ్‌కు కొన్ని గంటల ముందు రెగ్యులర్ కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాల వల్ల అతడు ఈ మ్యాచ్ కు దూరమయ్యాడని అక్కడి క్రికెట్ బోర్డు తెలిపింది. అయితే ఇదే సమయంలో ఈ మ్యాచ్ తో జింబాబ్వే దిగ్గజ క్రికెటర్ అలస్టైయిర్ క్యాంప్‌బెల్ తనయుడు జోనాథన్ కాంప్‌బెల్ టెస్టు అరంగేట్రం చేశాడు. అతడే ఇప్పుడు తన అరంగేట్ర మ్యాచ్‌లోనే జాతీయ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం దక్కించుకున్నాడు. అలా తన ఎంట్రీ మ్యాచ్ లోనే సారథ్య బాధ్యతలు అందుకున్న కాంప్‌బెల్.. ఓ అరుదైన ఘనతను కూడా వేసుకున్నాడు. గత 148 ఏళ్లలో.. జింబాబ్వే టెస్ట్ క్రికెట్ చరిత్రలో తండ్రి, కొడుకు.. ఇద్దరూ సారథులుగా వ్యవహరించిన తొలి ద్వయంగా నిలిచారు. మొత్తంగా టెస్ట్ క్రికెట్ చరిత్రలో తండ్రి, కొడుకు.. ఇద్దరూ సారథులుగా వ్యవహరించిన నాలుగో ద్వయంగానూ నిలిచారు. ఇంకా అరంగేట్ర మ్యాచ్ లోనే జింబాబ్వే జట్టుకు టెస్ట్ కెప్టెన్‌గా ఎంపికైన రెండో ప్లేయర్‌గా కాంప్‌బెల్ ఘనత సాధించాడు. అంతకుముందు దిగ్గజ క్రికెటర్ డేవ్ హౌటన్.. 1992లో హరారే వేదికగా టీమిండియాతో జరిగిన ఓ టెస్టు మ్యాచ్ లో జింబాబ్వే సారథిగా వ్యవహరించాడు. గత 50 ఏళ్లలో ఇలాంటి ఘతన అందుకున్న మూడో ప్లేయర్ గా నిలిచాడు. 21వ శతాబ్దంలో అరంగేట్రంలోనే టెస్టు కెప్టెన్‌గా వ్యవహరించిన ఐదో ప్లేయర్‌గానూ జోనాథన్ రికార్డు సాధించాడు. ఈ 21 శతాబ్దంలో అతడి కన్నా ముందు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ లీ జెర్మెన్ (1995లో), నైమూర్ రెహమాన్ (2000లో బంగ్లాదేశ్), విలియం పోర్టర్‌ఫీల్డ్ (2018లో), అస్గర్ ఆఫ్ఘన్ (2018లో) ఈ ఘనత సాధించారు. జోనాథన్ కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మంచి రికార్డే ఉంది. 34 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 1,913 పరుగులు చేశాడు. అందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్‌లోనూ 42 వికెట్లు తీశాడు.

# లవ్‌యాపా అంటూ వస్తోన్న ఖుషీ కపూర్

'లవ్‌యాపా' అంటూ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీతో పలకరించనున్నారు ఖుషీ కపూర్. ఆమె ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రబృందానికి విషెస్ చెప్పిన జాన్వీకపూర్ తన చెల్లి ఖుషీని చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఎంత కష్టమైనప్పటికీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది ఖుషీ. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం 7 నుంచి అన్ని థియేటర్‌లలో సందడి చేస్తుంది. నేను ఈ సినిమా చూసి కచ్చితంగా భావోద్వేగానికి గురవుతాను. ఎందుకంటే ఎమోషనల్ సీన్స్‌లలో నా ఖుషీ ఏడవడం బిగ్‌స్క్రీన్‌పై చూసినప్పుడు తట్టుకోలేను' అని రాసుకొచ్చారు. 'లవ్‌యాపా' స్పెషల్ టీ షర్ట్ వేసుకున్న జాన్వీ.. తన సినిమాల విడుదల తేదీలలో ఖుషీని కూడా తన ఫొటో ఉన్న టీ షర్ట్ ధరించాలని కోరారు. 2023లో 'ది ఆర్చిస్'తో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్ . ఆ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు 'లవ్‌యాపా' అంటూ పలకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే' .

## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండించిన రెడ్డి సంఘం మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి... సంఘం నాయకులు



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో హనుమకొండ లో జరిగిన బీసీ రాజకీయ యుద్ధభేరి గర్జన సభలో రెడ్డి కులస్తులను అవమానకరంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను రెడ్డి సంఘం మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మారెడ్డి సంఘం నాయకులు ఖండించారు. తీన్మార్ మల్లన్న పూటకో పార్టీ మారి బ్లాక్ మెయిలర్గా ఎదిగి కాంగ్రెస్ పార్టీ సహకారంతో ఎమ్మెల్సీ అయ్యారని అలాంటి పార్టీలో పదవి పొంది తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రెడ్డి కులస్తుల మోచేతుల నీళ్లు తాగే లీడర్ గా ఎదిగారని విమర్శించారు. ఇప్పటివరకు ఏ సంఘం నాయకులు పార్టీ లీడర్లు రెడ్డి కులస్తులను విమర్శించలేదని రెడ్డి కులస్తులంటే రాజకీయంగా సామాజికంగా ప్రజలకు సేవలు అందించే వారిని ఆపదలో ఆదుకునే వారని అలాంటి వారిని మల్లన్న విమర్శించటం సిగ్గుచేటని అన్నారు. తీన్మార్ మల్లన్న బీసీ కార్డు పెట్టుకుని క్యూ న్యూస్ పేరుతో దందాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు మానుకోకపోతే రెడ్డి సామాజిక వర్గం ఆధ్వర్యంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గొడుగునూరు లక్ష్మారెడ్డి దగ్గుల రాజశేఖర్ రెడ్డి వేమిరెడ్డి సీతారాం రెడ్డి వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు

## ఒక్క తప్పిదంతోనే ఒకే ఓవర్‌లో 26 పరుగులిచ్చా

**తప్పిదంతోనే ఒకే ఓవర్‌లో 26 పరుగులిచ్చా**



అరంగేట్ర వన్డేలోనే అద్భుత ప్రదర్శన కనబర్చడం తన కల అని టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా తెలిపాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో నాగ్‌పూర్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌తో హర్షిత్ రాణా అరంగేట్రం చేశాడు. మ్యాచ్‌కు ముందు మహమ్మద్ షమీ చేతుల మీదుగా అరంగేట్ర క్యాప్ అందుకున్న హర్షిత్ రాణా.. తొలి మ్యాచ్‌లోనే (3/53) మూడు వికెట్లు పడగొట్టాడు. ఆరంభంలో ధారళంగా పరుగులిచ్చుకున్న హర్షిత్ రాణా.. ఆ తర్వాత కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి మెరుగైన ప్రదర్శన చేశాడు. హర్షిత్ రాణా తొలి ఓవర్‌లోనే ఇంగ్లండ్ ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ మూడు సిక్స్‌లు, రెండు బౌండరీలతో (6, 4, 6, 4, 0, 6) 26 పరుగులు పిండుకున్నాడు. దాంతో వన్డే అరంగ్రేట మ్యాచ్‌లో.. ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్‌గా హర్షిత్ రాణా తన పేరిట చెత్త రికార్డ్‌ను లిఖించుకున్నాడు. తన తప్పిదాల నుంచి త్వరగానే తేరుకున్న హర్షిత్ రాణా.. రెండో ఓవర్‌లోనే రెండు కీలక వికెట్లు తీసాడు. దూకుడు మీదున్న బెన్ డకెట్‌తో హ్యారీబ్రూక్(0)ను పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత మరో డేంజరస్ బ్యాటర్ లియామ్ లివింగ్‌స్టోన్(5)ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు.ఇంగ్లండ్ ఇన్నింగ్స్ అనంతరం తన బౌలింగ్‌పై స్పందించిన హర్షిత్ రాణా.. ఆరంభంలో సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని, దాంతోనే పరుగులు సమర్పించుకున్నానని తెలిపాడు. 'అరంగేట్ర మ్యాచ్‌లో రాణించడం నా కల. ఈ ప్రదర్శన కోసం నేను బాగా సన్నదమయ్యా. చాలా కష్టపడ్డాను. ఆరంభంలో సరైన లెంగ్త్‌లో బంతిని హిట్ చేయలేదు. కానీ తర్వాత నా తప్పిదాన్ని సరిచేసుకొని వికెట్లు సాధించాను.ఇంగ్లండ్ బ్యాటర్లు జరిగి ఆడేందుకు ప్రయత్నించారు. దాంతో నేను స్టంప్ లైన్‌లో నిలకడగా బౌలింగ్ చేశాను. ఈ వికెట్ కొంచెం టూ పేస్‌గా ఉంది. కొన్ని బంతులు సునాయసంగా బ్యాట్‌పైకి వెళ్తుంటే మరికొన్ని ఆగుతూ వెళ్లాయి. ఈ మ్యాచ్‌లో మేం మా శైలిలో పుంజుకున్నాం. ఛేజింగ్ చేయడానికి ఇది మంచి లక్ష్యం.'అని హర్షిత్ రాణా తెలిపాడు.

## విరాట్ కోహ్లి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడతాడా?

2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు కీలక ఆటగాళ్ల గాయాలు భారత్‌కు ఆందోళనగా మారాయి. ఇంతకుముందే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, ఇప్పుడు కీలక బ్యాటర్ విరాట్ కోహ్లి ఈ జాబితాలో చేరారు. గురువారం నాగ్‌పూర్‌లో మొదలైన భారత్- ఇంగ్లాండ్ మొదటి వన్డేకి కోహ్లి దూరమయ్యాడు. అతడు కుడి మోకాలి నొప్పితో బాధపడుతున్నట్లు కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే కోహ్లి గాయం తీవ్రతపై స్పష్టత లేదు. టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ అతడు త్వరగా కోలుకుంటాడని భావిస్తోంది. పాక్ వేదికగా ఫిబ్రవరి 19న ఛాంపియన్స్ ట్రోఫీ మొదలు కానుంది. ప్రస్తుతం భారత్ చివరి దశ సన్నాహాల్లో ఉంది. ఫిబ్రవరి 20 నుంచి దుబాయ్‌లో భారత్ మ్యాచ్‌లు జరుగుతాయి. కోహ్లి మొదటి వన్డే ఆడటం లేదని టాస్ సమయంలో రోహిత్ చెప్పాడు. దురదృష్టవశాత్తూ, నిన్న రాత్రి తలెత్తిన కుడి మోకాలిలో సమస్యతో కోహ్లి ఆడడం లేదని స్పష్టం చేశాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609